ఈనాడు విశాఖపట్నం

సిటీ | మంగళవారం 15 ఆగస్టు 2017 | 16 పేజీలు

ఒకే ఒక్కడు....

మొత్తం యంత్రాంగాన్నే మాయ చేశాడు..
చట్టాలనే చిత్తు కాగితాలుగా మార్చేశాడు..
చేతికి మట్టి అంటకుండానే ప్రభుత్వ భూములను ఎడాపెడా ఇష్టమొచ్చినవారి చేతుల్లో పెట్టేశాడు..

ఒకటికాదు.. రెండు కాదు.. ఏకంగా 396 ఎకరాల ప్రభుత్వ భూమి.. మార్కెట్ విలువ రూ. 550 కోట్ల పైమాటే...

ప్రభుత్వ ఉద్యోగిగా పని చేస్తూ.. ప్రభుత్వ, ప్రజల ఆస్తులకు రక్షణగా ఉండాల్సిన బాధ్యతలు నిర్వర్తిస్తూ... అడ్డగోలు అక్రమాలకు పాల్పడ్డాడు. వందల ఎకరాల భూమి అన్యాక్రాంతం చేసేశాడు. అయినా ఏ ఒక్కరూ పసిగట్టలేకపోయారు! ఇన్నాళ్లకు పాపం పండింది. భూ అక్రమాలపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించడంతో చివరకు దొరికిపోయాడు.

అతనే గేదెల లక్ష్మీ గణేశ్వరరావు

ఈనాడు-విశాఖపట్నం
న్యూస్‌టుడే, వన్‌టౌన్



హోదా: సర్వేశాఖ ఇన్‌స్పెక్టరు
ప్రస్తుతం: విజయనగరం జిల్లా

సర్వం గణేశాయ స్వాహా!

పోలీస్ కమిషనర్ విలేకరుల సమావేశంలో చెప్పిన విశేషాల్లో కొన్ని...

★★ ఆరిలోవ స్టేషన్లో నమోదైన వివిధ కేసుల్లో...

- 323 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాపై క్రైం నెంబరు 163/17 కేసు. నిందితులు 38 మంది.
- 55 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాపై క్రైం నెంబరు 202/17. నిందితులు 12 మంది.
- 18 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాపై క్రైమ్ నెంబరు 203/17. నిందితులు ఐదుగురు.
- మొత్తం 55 మంది నిందితులతోనూ గణేశ్వరరావుకు సంబంధాలున్నాయి.

★★ గణేశ్వరరావు వద్ద పలువురు తహసిల్దార్ల సంతకాల నమూనాలున్నాయి.

★★ పరదేశిపాలెంలో 1బి రిజిస్టర్లలో అనధికారిక వ్యక్తుల పేర్లు నమోదు చేసేందుకు విశాఖ రూరల్ తహసిల్దారుగా చేసిన మజ్జి శంకరరావుకు స్విఫ్ట్ కారు, రూ. కోటి విలువైన మూడు పడకల ఫ్లాట్‌ను ఇచ్చాడు.

★★ అగనంపూడిలో ఉన్న డ్రైవర్ ఇంట్లో పలువురు ఫొటోలు ఉన్న ఆల్బమ్, భూరికార్డులు లభ్యమయ్యాయి. ఏ తహసిల్దారు ఏ ప్రాంతంలో ఎంతకాలం పని చేశారో జాబితా కూడా ఉంది.

★★ పరదేశిపాలెంలో తన మామ కూరెళ్ల శేషయ్య పేరిట 6.40 ఎకరాలు, అతనికి పరిచయస్తులైన ఆరిక గుప్పుస్వామి పేరిట 4.78 ఎకరాలు, ఆరిక విప్లవకుమార్ పేరిట 5 ఎకరాలు, సరిదే రాజేశ్వరరావు పేరిట 4.80 ఎకరాలు, సరిదే కృష్ణ కుమార్ పేర మధురవాడలో 2.30 ఎకరాలు, తెలగంశెట్టి విజయకృష్ణ పేరిట మధురవాడలో 10.13 ఎకరాలు, తెలగంశెట్టి త్రిమూర్తులు పేరిట మధురవాడలో 7.40 ఎకరాల కబ్జాకు పాల్పడ్డాడు.

భూకబ్జాల్లో కీలక పాత్రధారి సర్వే ఇన్‌స్పెక్టర్ గణేశ్వరరావు

వెంటాడి.. వేటాడి పట్టుకున్న పోలీసులు

పూర్తి వివరాలు ప్రధాన సంచిక, మినీ 2లో

కారు డ్రైవరుకూ భూములిచ్చేశాడు...

- మరో డ్రైవరు మామ పేరునా రాసిచ్చేశాడు..
- కొడుకు స్నేహితుడి పేరుమీద 3.96 ఎకరాలు
- సర్వే ఇన్‌స్పెక్టరు గణేశ్వరరావు లీలలెన్నో...

ఈనాడు - విశాఖపట్నం

సర్వే ఇన్‌స్పెక్టరు గణేశ్వరరావు అక్రమాలు అన్నీ ఇన్నీ కావు. అతని తెలివితేటలకు పోలీసులే విస్తుపోతున్నారు. సునాయాసంగా పట్టాదారు పాసు పుస్తకాలు సృష్టించి తన బంధువులు, స్నేహితుల పేరున భూములను బదలాయించేశాడు. తన కార్ల డ్రైవర్లు.. ఒకతని మామ పేరు మీద కూడా భూములు రాయించేశాడని పోలీసులు గుర్తించారు. గణేశ్వరరావుకు ఒక ఇన్నోవా, ఒక వాల్వో, ఒక ఐ10 కారు ఉన్నాయి.

✦ ఒక కారు డ్రైవర్‌గా విధులు నిర్వర్తిస్తున్న దామోదర చంద్రశేఖర్‌కు మధురవాడలోని 2.3 ఎకరాలకు పట్టాదారు పాసుపుస్తకం జారీ చేసేశాడు.

✦ మరో కారుకు డ్రైవర్‌గా ఉన్న శ్రీనివాసరావుకు మామ పడాల వీరారావుకు మధురవాడలో ఏకంగా 6.87 ఎకరాలకు పట్టాదారు పాసుపుస్తకం ఇచ్చేశాడు. వాస్తవానికి వీరారావుకు చిన్న గుడిసె మాత్రమే ఉంది. ఆ భూమి తన పేరుతో ఉన్నట్లు కూడా అతనికి తెలియదని పోలీసులు భావిస్తున్నారు.

✦ విశాఖ రూరల్ తహసిల్దారుగా పని చేసిన మజ్జి శంకరరావుకు ఇచ్చిన స్విఫ్ట్ కారు యాసరపు సతీశ్ అనే వ్యక్తి పేరుపై ఇచ్చాడు. అంటే సతీశ్.. గణేశ్వరరావుకు బినామీ అన్న నిర్ధరణకు పోలీసులు వచ్చారు. సతీశ్ పేరు మీద కూడా మధురవాడలో 4.95 ఎకరాలకు పట్టాదారు పాసు పుస్తకం ఉన్నట్లు తేలింది. ✦ గుడాల సత్యనారాయణ వ్యక్తి పేరిట 7.17 ఎకరాలకు పట్టాదారు పాసుపుస్తకం పుట్టించేశాడు. ఇతనెవరన్నదానిపై ఆరా తీసిన పోలీసులు.. గణేశ్వరరావు తోడల్లుడి కొడుకని నిర్ధరించారు.


గణేశ్వరరావు

లఘుచిత్రం తీశాడని 3.96 ఎకరాలు....

సర్వే ఇన్‌స్పెక్టర్ గణేశ్వరరావు కుమారుడు విజయశేఖర్‌తో దొన్నె శాంతి స్వరూప్ అనే వ్యక్తి లఘుచిత్రం నిర్మించాడు. అందులో ప్రధాన పాత్ర విజయశేఖర్‌దే. పైపెచ్చు వీరిద్దరూ మంచి స్నేహితులు. దీంతో శాంతిస్వరూప్ పేరిట ప్రభుత్వానికి చెందిన 3.96 ఎకరాలకు పాస్‌పుస్తకం ఇచ్చేశాడు.

ఇంటి చిరునామా ఆయనదే....

తెలగంశెట్టి కృష్ణ అనే వ్యక్తి పేరిట 10.13 ఎకరాలు, అతని కుమారుడు తెలగంశెట్టి త్రిమూర్తులుకు పేరిట 7.40 ఎకరాలకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇచ్చేశాడు. కృష్ణ వయసు సుమారు 80 సంవత్సరాలని తేలింది. వాస్తవానికి అంత భూమి తన పేరుపై ఉన్నట్లు కూడా ఆయనకు తెలియదని పోలీసులు భావిస్తున్నారు. వారిద్దరి చిరునామాలను గణేశ్వరరావు నగరంలోని తన ఇంటి చిరునామాగానే చూపడం గమనార్హం.

దేవుడి కోసం ఓ గుడి....

గణేశ్వరరావు తన స్వగ్రామం మొండెంకల్‌లో ఒక గుడి నిర్మిస్తున్నాడు. దాని పర్యవేక్షణ పనుల్ని ఆ గ్రామానికి చెందిన ఆరిక గుప్పుస్వామి, ఆరిక విప్లవకుమార్ చూస్తున్నారు. వారికి కూడా నాలుగేసి ఎకరాల చొప్పున రాసిచ్చేశాడు.

పాసుపుస్తకాలు దొరకడంతో అక్రమాల గుట్టురట్టు...

గణేశ్వరరావు పలు ప్రభుత్వభూములకు పట్టాదారు పాసుపుస్తకాలను సృష్టించి తమ పేరుపై రాయించాడని కొందరికి కొంతవరకు మాత్రమే తెలుసు. కొందరికి అసలే తెలియదు. చాలామంది పేర్లు 1బి రిజిస్టర్లలో నమోదు చేసి, వారు ఎంతో కాలంగా ప్రభుత్వ భూముల్లో సాగుచేసుకుంటున్నారని నిరూపించేవిధంగా పట్టాదారు పాసుపుస్తకాల్లో ఎంట్రీలు వేసినట్లు పోలీసులు నిర్ధరించారు. పట్టాదారు పాసుపుస్తకాలన్నీ గణేశ్వరరావు ఆధీనంలోనే ఉన్నందున ఆయా భూములు తమ పేరుపై ఉన్నట్లు ఎంతమందికి తెలుసున్న విషయాన్ని కూడా పోలీసులు నిర్ధరించుకునే పనిలో నిమగ్నమయ్యారు.

సర్వం గణేశాయ స్వాహా!

ఈనాడు - విశాఖపట్నం, న్యూస్‌టుడే - వన్‌టౌన్ : విశాఖ నగర పరిధిలో భారీస్థాయిలో భూ దస్త్రాల తారుమారు వ్యవహారంలో సర్వేశాఖ ఇన్‌స్పెక్టర్ జి.ఎల్.గణేశ్వరరావును సిట్ అరెస్టు చేయడంతో ఆ శాఖలో అలజడి మొదలైంది. విజయనగరం జిల్లాకు చెందిన ఈయన విశాఖలో నాలుగేళ్లు మాత్రమే పనిచేసినా దస్త్రాలను వశపర్చుకొని అందిన కాడికి దండుకోవడంలో సిద్ధహస్తుడిగా పేరొందాడు. సర్వీసులో ఒకసారి ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అనిశా అధికారులు దాడులు చేసినపుడు తన పెంపుడు శునకాలను వారిపై ఉసిగొల్పినట్టు సర్వేశాఖలో చెప్పుకుంటుంటారు. విజయనగరంలో పనిచేస్తున్న కాలంలోనూ విశాఖ భూములపై ఒక కన్నేసి ఉంచాడు. మాన్సాస్ భూముల దస్త్రాలే కాదు.. రెవెన్యూ భూములకు సంబంధించిన పూర్తి సమాచారం ఆకళింపు చేసుకున్న అతడు తన చతురతను ఉపయోగించి చక్రం తిప్పేవాడు.

గణేశ్వరరావు విశాఖ జిల్లా భీమునిపట్నం మండల సర్వేయరుగా 1998 ప్రాంతంలో రెండేళ్లకు పైగా పని చేశాడు. అప్పట్లో అక్కడ భూములపై కన్నేశాడు. మళ్లీ 2008 ప్రాంతంలో విశాఖ జిల్లాకు సర్వే శాఖ ఇన్‌స్పెక్టర్ హోదాలో వచ్చాడు. నర్సీపట్నం, పాడేరు రెవెన్యూ డివిజన్ వ్యవహారాలను పర్యవేక్షించాడు. అప్పట్లోనే విశాఖ డివిజన్ పరిధిలోకి వచ్చే కీలక మండలాలైన విశాఖ రూరల్ మండలం వైపు అతని దృష్టి మళ్లిందని సర్వే, రెవెన్యూ వర్గాలు చెబుతున్నాయి. కార్యాలయంలో పనిచేసిన సమయంలో పెద్దగా మాట్లాడేవాడు కాదని, కానీ తన పరపతిని ఉపయోగిస్తూ గుట్టుచప్పుడు కాకుండా రికార్డులను సంపాదించేవాడని ఆ శాఖవారే చెబుతుంటారు.


స్వాధీనం చేసుకున్న పట్టాదారు పాసుపుస్తకాలు

శంకర్రావుతోనూ సత్సంబంధాలు...

ఇంతకాలం దస్త్రాల తారుమారు వ్యవహారం కేవలం ఒక్క రెవెన్యూశాఖ చుట్టూ తిరుగుతూ వచ్చింది. విజయనగరం జిల్లాకు చెందిన మజ్జి శంకర్రావు విశాఖ రూరల్ తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత గణేశ్వరరావు హవా మొదలైంది. అప్పటికి విజయనగరం జిల్లాలోనే పనిచేస్తున్నప్పటికీ శంకర్రావుతో సత్సంబంధాలు నెరుపుతూ వచ్చాడు. తన శాఖలో ఉన్న పరిచయస్తుల ద్వారా చక్రం తిప్పేవాడు. దీంతో పరదేశిపాలెంలో పలు రికార్డులు తారుమారు అయ్యాయి.

గణేశ్వరరావు అరెస్టు నేపథ్యంలో ఈయనతో అనుబంధం ఉన్న సర్వేశాఖ ఉద్యోగుల్లో గుబులు రేగుతోంది. తాను ఇక్కడ పనిచేయకున్నప్పటికీ దస్త్రాలను మాత్రం సంపాదించగలిగేవాడని తెలుస్తోంది. కేవలం ఒక్క తహసిల్దార్ ప్రమేయంతోనే ఇదంతా జరగదని, శాఖలో ఎవరో ఒకరు ఈయనకు దస్త్రాలు చేరవేసి ఉంటారనే ప్రచారం సాగుతోంది. రికార్డుల తారుమారు వ్యవహారంలో ఇప్పటికే సిట్ శంకర్రావును అరెస్టు చేసింది. ఈయన ఇచ్చిన సమాచారంతోనే పోలీసులు గణేశ్వరరావు అక్రమాలను గుర్తించారు. చేసింది తనైనా చేయించింది మాత్రం గణేశ్వరరావేనని శంకర్రావు పోలీసులకు చెప్పినట్టు సమాచారం. ఇక ఎవరి పేరున రికార్డులు దిద్దుబాటు చేశారో వారిని అరెస్టు చేసే విషయంపై సిట్ దృష్టి సారించింది. సర్వేశాఖలో గణేశ్వరరావుతో అనుబంధం ఉన్న వ్యక్తుల వివరాలను ఆరా తీస్తోంది.

ఏడీ పోస్టుపై కన్నేసి...

గణేశ్వరరావు సర్వేశాఖ ఇన్‌స్పెక్టర్‌గా 2008లో విశాఖ జిల్లాకు బదిలీపై వచ్చాడు. అప్పటి వరకు విశాఖ జిల్లా ఏడీగా పనిచేసిన కుమార్‌ను ప్రభుత్వం బదిలీ చేసింది. ఇన్‌స్పెక్టర్లలో తానే సీనియర్ అయినందున ఇన్‌ఛార్జి (ఎఫ్ఏసీ)గా వచ్చేందుకు తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేశాడు. విజయనగరం జిల్లాకు చెందిన మాజీ మంత్రి ఒత్తిడితో ప్రభుత్వం గణేశ్వరరావుకు ఇన్‌ఛార్జి బాధ్యతలను అప్పగించింది. అప్పటికే అతని ఇంటిపై అనిశా దాడులు చేయడం, ఈయన నియామకం వివాదస్పదంగా మారడంతో ప్రభుత్వం వెనువెంటనే తన నిర్ణయాన్ని పునః సమీక్షించింది. వేరొక అధికారినిగా ఏడీగా నియమించింది. ఎన్నో పైరవీలు చేసి తెచ్చుకున్న ఏడీ పోస్టులో గణేశ్వరరావు ఒకే ఒకరోజు పనిచేశాడు. పొరపాటున ఎక్కువ కాలం పనిచేసి ఉంటే అప్పట్లోనే జిల్లాలో అనేక భూములు హాంఫట్ అయి ఉండేవని తాజా ఘటనలు రుజువుచేస్తున్నాయి. గ్రామీణ మండల పరిధిలోని పరదేశిపాలెంలో 12 మంది వ్యక్తుల పేరిట 55.29 ఎకరాల భూములను 1బీ రిజిస్టర్‌లో దిద్దుబాటు చేయించారనే ఆరోపణలను గణేశ్వరరావు ఎదుర్కొంటున్నాడు. పరదేశిపాలెంలో రికార్డుల తారుమారుకు పాల్పడ్డ ఆరిక విప్లవకుమార్, ఒంపురెడ్డి రాముునాయుడులకు మాత్రం 1బీ ఖాతా నెంబర్లు కేటాయించలేదు.


గణేశ్వరరావు కారు డ్రైవరు ఇంట్లో స్వాధీనం చేసుకున్న వివిధ వ్యక్తుల ఫొటో ఆల్బమ్‌ను చూపిస్తున్న కమిషనర్ యోగానంద్

చైన్‌మేన్‌గా చేరి...

భూకబ్జా కేసుల్లో నిందితులందరికీ ఏదో రకమైన సంబంధం ఉన్న విషయాన్ని పోలీసులు గుర్తించారు. వాటిపై దృష్టి పెట్టి దర్యాప్తు చేయడంతో మిస్టరీలు వీడిపోతున్నాయి. సర్వేశాఖలో చైన్‌మేన్‌గా చిరుద్యోగిగా ప్రవేశించి ఇన్‌స్పెక్టర్ వరకు ఎదిగిన గేదెల లక్ష్మీ గణేష్‌కుమార్.. కబ్జా కేసుల్లో తన పేరు పోలీసుల దృష్టికి వెళ్లిందని తెలిసిన వెంటనే కార్యాలయానికి వెళ్లకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. అతడిని పట్టుకుందామని పోలీసులు ఎంతగా ప్రయత్నించినా ఆచూకీ చిక్కకుండా తప్పించుకుని తిరిగాడు. గతంలో అనిశా అధికారులు ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అతడిని అరెస్ట్ చేశారు. అప్పటికే ఆయన తన భార్యకు అధికారికంగా విడాకులిచ్చేయడం, ఆస్తులన్నీ ఆమె పేరిట ఉండడంతో అనిశా అధికారులు ఏమీ చేయలేకపోయారు. ఆ తరువాత పలు భూకబ్జా కేసులు వెలుగులోకి వచ్చాయి. వాటిల్లో సర్వేశాఖ అధికారుల హస్తం ఉందని ప్రాథమికంగా తెలిసినప్పటికీ ఒక్క కబ్జా కేసులో కూడా ఆ సర్వే అధికారి ఎవరన్న వివరాలు వెలుగులోకి రాలేదు.

✦ గణేశ్వరరావు సర్వే అధికారిగా తాను సంపాదించిన పరిజ్ఞానంతో అక్రమాలకు సూత్రధారిగా మారాడు. తనకు సాయం చేసే అధికారులకు కూడా భారీఎత్తున లంచాలిచ్చి తనకు అవసరమైన పనులు చేయించుకున్నట్టు పోలీసు దర్యాప్తులో తేలింది. విశాఖ రూరల్ తహసిల్దారుగా పని చేసిన మజ్జి శంకరరావుకు ఒక స్విఫ్ట్ కారుతోపాటు, ఏకంగా రూ. కోటి విలువైన ఫ్లాట్‌ను కూడా లంచం కింద బహూకరించాడంటే ఆయన చేస్తున్న అక్రమాల విలువ ఏస్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

✦ వాస్తవానికి పోలీసులు 396 ఎకరాలకు సంబంధించిన అక్రమాలను కేవలం దస్త్రాల ద్వారా నిర్ధరించారు. పరదేశిపాలెం, మధురవాడ తదితర ప్రాంతాల్లో కూడా తన మామ, బంధువులు, విజయనగరం జిల్లాలోని తన స్వగ్రామమైన మొండెంకల్లు గ్రామానికి చెందిన కొందరు మిత్రుల పేర్లతో ప్రభుత్వ భూములు రాయించేసుకోవడానికి వీలుగా ఇప్పటికే చాలా వరకు ప్రక్రియ పూర్తి చేసిన విషయం బయటపడింది. ప్రతీ కబ్జాను చాలా పద్ధతిగా ఎవరికీ అనుమానం రాని రీతిలో దశలవారీగా తనకు కావాల్సిన వారి పేర్లపైకి మార్చేస్తుండడం గమనార్హం. పలు ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తులకు చెందినట్లుగా నిరూపించడానికి వీలుగా 1బి రిజిస్టర్లలో అక్రమంగా పలువురి పేర్లు తెరపైకి వచ్చిన విషయం తెలిసిందే. ఆయా పేర్లు ఎవరివన్న విషయాన్ని తెలుసుకోవడానికి, వారి వాస్తవ చిరునామాలు కనుక్కోవడానికి పోలీసులు నానా అవస్థలు పడుతున్నారు. కానీ గణేశ్వరరావు వద్ద 1బి రిజిస్టర్లలో అక్రమంగా పేర్లు నమోదైన 27 మంది తాలూకూ సమగ్ర వివరాలున్నాయి. కొందరి పాస్‌పోర్ట్ ఫొటోలు కూడా ఆయన వద్ద ఉన్నాయి. 145 పట్టాదారు పాసుపుస్తకాలు కూడా పెద్దసంఖ్యలో దొరికాయి. వాటిలో 90 పట్టాదారు పాసుపుస్తకాలు ఖాళీవే కావడం గమనార్హం. ఆయా ఖాళీ పుస్తకాల్లో ప్రభుత్వ భూముల వివరాలు నమోదు చేసి ఇచ్చేస్తున్నట్లు సమాచారం. అలా ఎంతమందికి ఇప్పటి వరకు పట్టాదారుపాసుపుస్తకాలను గణేశ్వరరావు పంపిణీ చేశాడు? అందుకు ఎంత మొత్తం వసూలు చేశాడు? బోగస్ పట్టాదారు పాసుపుస్తకాలను ఉపయోగించి ఎన్ని ఎకరాల ప్రభుత్వభూముల్ని కబ్జాదారుల పరం చేశాడన్న వివరాలు ప్రస్తుతం ఉత్కంఠగా మారాయి.

అనుమానం రాకుండా ఫోర్జరీలు....

అధికారుల సంతకాల్ని ఫోర్జరీ చేయడానికి గణేశ్వరరావు అనుసరిస్తున్న విధానం తెలుసుకుని పోలీసులు ఆశ్చర్యపోయారు. అధికారుల నమూనా సంతకాల్ని స్కాన్ చేసి కలర్ ప్రింటర్ ఆధారంగా యథాతథంగా పలు పత్రాల మీద ముద్ర పడేలా చేస్తున్నాడు. చేతితో చేసే ఫోర్జరీ సంతకాలను నిపుణులు సునాయాసంగా పోల్చగలరు. గణేశ్వరరావు పలు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి మనుషుల ప్రమేయం లేకుండా అధికారుల సంతకాల్ని పత్రాలపై ముద్రిస్తున్నాడు. ఈ విధానంలో ఫోర్జరీ చేస్తే గుర్తించడం కూడా చాలా కష్టమని పోలీసులు చెబుతున్నారు.

తహసిల్దారు ఫిర్యాదుతో బండారం బట్టబయలు...

పరదేశిపాలెంలోని 55.35 ఎకరాలకు 1బి రిజిస్టర్లో పేర్లు తారుమారయ్యాయని విశాఖ రూరల్ తహసిల్దారు ఎస్.భాస్కరరెడ్డి ఆరిలోవ పోలీసులకు ఫిర్యాదు ఇవ్వడంతో తీగలాగితే డొంక కదిలినట్లైంది. కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పోలీసు ఉన్నతాధికారులు పలువురు అక్రమార్కుల గుట్టురట్టు చేశారు. సీపీ యోగానంద్, డీసీపీ ఫకీరప్ప ఆధ్వర్యంలో తొలుత ఆరిలోవ సి.ఐ. తిరుపతిరావు దర్యాప్తు చేయగా తదుపరి కేసును ఏపీపీ రామచంద్రరావుకు అప్పగించారు. అందరూ కలిసి గణేశ్వరరావు అక్రమాల్ని వెలుగులోకి తేగలిగారు. తీవ్రమైన అవినీతి ఆరోపణలు కూడా ఉండడంతో అవినీతి నిరోధక చట్టం సెక్షన్లను కూడా జోడించారు. నిందితుడ్ని సోమవారం రాత్రి జైలుకు తరలించారు.

'అంతర్రాష్ట్ర నృత్యోత్సవాలు అభినందనీయం'



ఉక్కు సీఎండీ పి.మధుసూదన్‌ను సత్కరిస్తున్న గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

ఉక్కునగరం, న్యూస్‌టుడే: అంతర రాష్ట్ర బహుభాషా సాంస్కృతిక నృత్యోత్సవాలు ఒకే వేదిక మీద నిర్వహించడం అభినందనీయం అని ఉక్కు సీఎండీ పి.మధుసూదన్ అన్నారు. భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం(ఇస్కఫ్) ఆధ్వర్యంలో ఉక్కునగరం స్టీల్‌క్లబ్‌లో జరిగిన రెండు రోజుల సాంస్కృతిక ఉత్సవాలలో భాగంగా సోమవారం ముగింపు కార్యక్రమంలో నిర్వాహకులు ఉక్కు సీఎండీ పి.మధుసూదన్, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావులను ఒకరితో మరొకరికి ఘనంగా సత్కరింప చేశారు. వారు మాట్లాడుతూ 16 రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారుల ప్రదర్శనలు కార్యక్రమానికి వన్నె తెచ్చాయి అన్నారు. కార్యక్రమంలో ఇస్కఫ్ ఉక్కునగరం శాఖ ప్రతినిధులు ఎం.ఎ.మాధవరావు, జెమ్ముల రామకృష్ణారావు, పి.పెద్దిరాజు, ఎన్.మిశ్రా, జి.బోసుబాబు, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

మహిళా పాత్రికేయురాల్ని వేధించిన కేసులో దర్యాప్తు ముమ్మరం

గురుద్వారా, న్యూస్‌టుడే : మహిళా పాత్రికేయురాలిని వేధించిన కేసులో నాల్గవ పట్టణ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా పలువురు పాత్రికేయుల్ని విచారించినట్లు విశ్వసనీయ సమాచారం. స్థానిక పత్రిక ప్రజాప్రస్థానం ఎడిటర్ శివప్రసాద్ ఫేస్‌బుక్‌లో తన చిత్రాన్ని పెట్టి వేధిస్తున్నట్లు ఓ ఛానల్‌లో పాత్రికేయురాలిగా పనిచేస్తున్న వరలక్ష్మి కొద్ది రోజుల క్రితం నాల్గవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తులో భాగంగా సోమవారం అతని ఫోన్‌కు వెళ్లిన కాల్స్‌లో ఉన్న నెంబర్ల జాబితా ప్రకారం ఆ వ్యక్తుల్ని పిలిపించి విచారించినట్లు సమాచారం. శివప్రసాద్‌కి సహాయ సహకారాలు అందిస్తూ, సమాచారాలు తెలియజేస్తున్న వారిని కనుగొనే పనిలో పడ్డారు పోలీసులు. అతడి వెనుక ఎవరైనా ఉండి నడిపిస్తున్నారా అనే కోణంలో కూపీ లాగేందుకు సన్నద్ధమయ్యారు.

అన్నప్రసాదంలో పాయసం, పులిహోర

సింహాచలం, న్యూస్‌టుడే: అప్పన్న స్వామి నిత్యాన్నదాన పథకం ప్రారంభమైన రోజును పురస్కరించుకుని సోమవారం అన్నప్రసాదం భవనంలో భక్తులకు పాయసం, పులిహోర ప్రసాదాన్ని వడ్డించారు. ఈ పథకం 1989 ఆగస్టు 14న దేవస్థానం ఉద్యోగుల ఆర్థిక సహకారంతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయ అధికారులు అన్నప్రసాదం భవనంలో రోజు వడ్డించే అన్నం కూరలతోపాటు అదనంగా బెల్లం పాయసం, పులిహోరను ప్రత్యేకంగా తయారు చేయించి భక్తులకు వడ్డించారు.

వైమానిక దళ ఉద్యోగులకు సువర్ణావకాశం

ఎయిర్ వైస్ మార్షల్ ఎస్ఎస్ శర్మ

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సాంకేతిక విద్యనభ్యసించడం వైమానిక దళ ఉద్యోగులకు గొప్ప అవకాశమని ఎయిర్ వైస్ మార్షల్, అసిస్టెంట్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ ఎస్.ఎస్.శర్మ పేర్కొన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ద్వారా ఫైర్, ఇండస్ట్రియల్ సేఫ్టీ ఇంజినీరింగ్‌లో డిప్లొమా కోర్సుకు సంబంధించి వైమానిక దళ ఉద్యోగులకు సోమవారం ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఏయూ ప్లాటినం జూబ్లీ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన ధ్రువీకరణ పత్రాల పంపిణీ జరిగింది. సర్టిఫికెట్ కోర్సు చేసిన 65 మంది సైనికులకు ఎవిఎస్ఎం ఎస్ఎస్ శర్మ చేతుల మీదుగా వీటిని అందజేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సంఘం రక్షణ రంగ శాఖను వీసీ ఆచార్య నాగేశ్వరరావు ప్రారంభించారు. ఏయూ రిజిస్ట్రారు ఆచార్య ఉమామహేశ్వరరావు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పివిఎస్ అవధాని, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డి.ఇ.బాబు, ఏయూ అంతర్జాతీయ వ్యవహారాల డీన్ ఆచార్య మోహన్‌వెంకట్‌రామ్, అకడమిక్ డీన్ ఆచార్య నిరంజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫైర్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో అగ్నిప్రమాద బాధితులను రక్షించే విధానంపై ప్రయోగాత్మక ప్రదర్శన చేశారు.

డాక్టర్ కేర్ హోమియోపతి ఆసుపత్రి ప్రారంభం



ఆసుపత్రి లోగోను విడుదల చేస్తున్న టి.సుబ్బరామిరెడ్డి

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : డైమండ్ పార్కు దరి భువనేశ్వరి ప్లాజాలో డాక్టర్ కేర్ హోమియోపతి ఆసుపత్రి ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. సోమవారం ఉదయం రాజ్యసభ సభ్యులు డాక్టర్ సుబ్బరామిరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ హోమియోపతి వైద్యం అంటే తనకు ఇష్టమన్నారు. ఎటువంటి ఇతర ఆరోగ్య ఇబ్బందులు లేకుండా ఈ వైద్య విధానం ఉంటుందన్నారు. దశాబ్ద కాలంపైగా వైద్య రంగంలో కృషి చేస్తున్న డాక్టర్ ఎ.ఎం.రెడ్డి, డాక్టర్ సృజన ఆధ్వర్యంలో ఈ ఆసుపత్రిని ప్రారంభించడం ఆనందదాయకమన్నారు. డాక్టర్ ఎ.ఎం.రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో త్వరలో 30 బ్రాంచీలు ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మిలీనియం శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎలక్ట్రానిక్ షోరూమ్ ప్రారంభం

గాజువాక: కొత్తగాజువాక బస్టాపు వద్ద అత్యాధునిక సౌకర్యాలతో నూతనంగా ఏర్పాటు చేసిన పై ఇంటర్నేషనల్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ షోరూమ్‌ను ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. పారిశ్రామికంగా ఎదుగుతున్న గాజువాకలో గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులన్నీ ఒకే ప్రాంగణంలో లభించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాజ్‌కుమార్ పాల్గొన్నారు.



షోరూమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, తదితరులు

ఈశాన్యంలో వర్షాలతో పలు రైళ్ల రద్దు



రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: ఈశాన్య రాష్ట్రాల్లో కురుస్తోన్న భారీ వర్షాలతో కిషన్‌గంజ్-పంజిపరా రైల్వేస్టేషన్‌ల మధ్య మార్గం పూర్తిగా నీట మునగడంతో అటుగా రాకపోకలు సాగించాల్సిన రైళ్లకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో తూర్పు కోస్తా రైల్వే మీదుగా రాకపోకలు సాగించాల్సిన పలు రైళ్లను రద్దు చేశారు.

రద్దైన రైళ్లు:
☛ ఆగస్టు 15న పూరీ-గువాహటి (15639) ఎక్స్‌ప్రెస్
☛ 14న గువాహటి-బెంగళూర్ (12510) ఎక్స్‌ప్రెస్
☛ 14న తాంబరం -గువాహటి (15629) ఎక్స్‌ప్రెస్
☛ 15న తిరువనంతపురం-గువాహటి (12501) ఎక్స్‌ప్రెస్
☛ 18న బెంగళూరు-న్యూ తిన్‌సుకియా (22501) ఎక్స్‌ప్రెస్
☛ 16న బెంగుళూర్ కంటోన్మెంట్-గువాహటి (12509) ఎక్స్‌ప్రెస్ రైలు

విశాఖ తూర్పు

నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాక్షినగర్: ఆరో వార్డు పరిధిలోని విశాలాక్షినగర్ భగత్‌సింగ్ యువజన సేవాసంఘం నూతన కార్యవర్గ ఎన్నిక సోమవారం సాయంత్రం నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడిగా వై.భరత్‌కుమార్, అధ్యక్షుడు ఎస్.కరుణాకర్, ఉపాధ్యక్షులుగా కె.కిరణ్‌కుమార్, ఎస్.వాసు, కోశాధికారిగా ఆర్.దేవరాజ్, సహాయ కోశాధికారిగా వై.రాము, కార్యదర్శిగా ఎన్.త్రినాధ్, సహాయ కార్యదర్శులు వి.కృష్ణ, పి.నగేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు.

ఎయిడ్స్ బాధితులకు లయన్స్‌క్లబ్ వితరణ

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : ఎయిడ్స్ బాధితులకు లయన్స్‌క్లబ్ నార్త్ ఈస్టు శాఖ ఆధ్వర్యంలో నిత్యావసర సరకులు అందజేశారు. రిలీవ్ హంగర్ కార్యక్రమంలో భాగంగా ఎయిడ్స్ బాధితులకు భోజనం నిమిత్తం వీటిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు గాంధీ, డాక్టర్ రవీంద్ర కుమార్, రమణగుప్తా, రాధా, జోన్ ఛైర్మన్ సత్యనారాయణ, సోమరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

'కళ' తప్పింది..

ఏయూ ఫైన్ ఆర్ట్స్ కళాశాలలో ఎంఎఫ్ఏ విద్యార్థుల ఇబ్బందులు

ఏయూ ప్రాంగణం : ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫైన్‌ఆర్ట్స్ కళాశాల దేశంలోనే రెండో స్థానంలో ఉంది. ఇంతటి పేరు ప్రఖ్యాతులు కలిగిన కళాశాలలో పోస్టు గ్రాడ్యుయేట్ విద్యను ప్రవేశపెట్టిన అధికారులు కనీస వసతి, సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ఆదాయం కోసం సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులుగా ప్రవేశపెట్టిన అధికారులు వసతిని విస్మరించారు. పోస్టు గ్రాడ్యుయేషన్ (ఎంఎఫ్ఏ)లో పెయింటింగ్, స్కల్ప్చర్, గ్రాఫిక్స్ (ప్రింట్ మేకింగ్)లో రెండేళ్ల కోర్సులు ఉన్నాయి. వీటి నిర్వహణకు ఒక్కో స్పెషలైజేషన్‌కు స్టూడియోలు అవసరం. దాదాపు ప్రతి విభాగానికి 50/80 అడుగుల వ్యాసార్థం ఉన్న గదులు కావాలి. పీజీ కోర్సులకు ఇటువంటి ప్రత్యేక గదులు మూడింటిని నిర్మించాలి. కోర్సులు ప్రారంభించి మూడేళ్లు కావస్తున్నా ఇంత వరకు వీటిని నిర్మించలేదు. ప్రతి కోర్సుకు ముగ్గురు చొప్పున పీజీ కోర్సులకే 9 మంది ఆచార్యులు అవసరం కాగా తాత్కాలిక ఏర్పాట్లు చేశారు. రెగ్యులర్ ఆచార్యుల నియామకం జరగలేదు. ప్రస్తుతం ఉన్న భవనంపై మరో అంతస్థు నిర్మాణం చేసేందుకు చాలా కాలంగా ప్రతిపాదనలు ఉన్నా వాటిని అమలు చేయడం లేదు. ఇది విద్యార్థులకు ఇబ్బందిగా మారింది. ఈ ప్రాంగణంలో విద్యార్థులు బొమ్మలు వేసుకొనేందుకు ప్రత్యేకంగా నిర్మించిన కట్టడం 90 శాతం పూర్తయ్యాక నిరుపయోగంగా వదిలేశారు. ఇలా పలు సమస్యలు ఇక్కడ నెలకొన్నాయి. కూర్చునేందుకు తగిన ఫర్నీచర్, తరగతి గదుల నిర్వహణకు తగిన స్థలం లేదు. ఈ అన్ని సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు, విద్యను అందించాలని కోరుతున్నారు.



ఏయూ ఫైన్ ఆర్ట్స్ విభాగం



వసతులు లేని తరగతి గది..



అసంపూర్తిగా ఫైన్‌ఆర్ట్స్ కళాశాలలో ఆరుబయట అభ్యసన చేసేందుకు నిర్మించిన కట్టడం



మట్టిని బొమ్మగా మలుస్తూ

నిర్మాణాలు జరగాలి



తరగతుల నిర్వహణకు ప్రత్యేక గదులు అవసరం ఉంది. వీటి నిర్మాణాలు జరగాల్సి ఉంది. తాత్కాలికంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో నిర్వహిస్తున్నాం. విశ్వవిద్యాలయ ఉన్నతాధికారులకు నివేదించాం.

– ఆచార్య మహేశ్వరదాస్, విభాగాధిపతి, ఫైన్ ఆర్ట్స్

పట్టాల పంపిణీ

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : జీవో 296 భూముల క్రమబద్ధీకరణలో భాగంగా 9వ వార్డుకు చెందిన లబ్ధిదారులకు వెంకోజీపాలెంలో జరిగిన కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయరు మళ్ల అప్పలరాజు, వార్డు అధ్యక్షుడు బుగత సత్యనారాయణలు పట్టాలు అందజేశారు. సోమవారం సాయంత్రం తెదేపా వార్డు ముఖ్యకార్యకర్తల సమావేశంలో పలు అంశాలపై చర్చ జరిగింది. వార్డు పరిధిలో కొత్త అంగన్వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, కొండవాలు ప్రాంతాల్లో రక్షణగోడలు నిర్మించాలని పలువురు కార్యకర్తలు నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం పట్టాలు అందుకోని వారందరికి పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పట్టాలు అందజేస్తున్న మాజీ డిప్యూటీ మేయరు అప్పలరాజు, సత్యనారాయణ తదితరులు

విద్యార్థుల స్వచ్ఛభారత్

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలోని పిచ్చిమొక్కలు తొలగించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డానియల్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు



వాహన తనిఖీలు నిర్వహిస్తున్న ఎస్సై భాస్కరరావు

వాహనాల తనిఖీ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం పెద్దఎత్తున నాకాబందీ నిర్వహించారు. సిరిపురం కూడలి మూడో పట్టణ సి.ఐ బెండి వెంకటరావు, ఎంవీపీ స్టేషన్ సి.ఐ మళ్ల మహేష్ ఆధ్వర్యంలో పోలీసులు నాకాబందీ నిర్వహించారు. ట్రాఫిక్ సి.ఐ దుర్గాప్రసాద్ పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తనిఖీలు చేశారు.

డిటెన్షన్ విధానం రద్దుచేయాలని వినతి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: డిటెన్షన్ విధానం ద్వారా ఎంతోమంది విద్యార్థులు నష్టపోతారని ఛైల్డ్‌రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారామ్ సోమవారం రాజ్యసభ సభ్యుడు టి.సుబ్బరామిరెడ్డికి వినతిపత్రం అందించారు. సిరిపురం టి.ఎస్.ఆర్ బంగ్లాలో ఎంపీ సుబ్బరామిరెడ్డిని కలిసి రాజ్యసభలో ఈ బిల్లును వ్యతిరేకించాలని కోరారు. ఈ విధానం అమలైతే విద్యాహక్కు చటం ఉల్లంఘన జరుగుతుందన్నారు. సి.ఆర్.పి.ఎఫ్ ప్రతినిధులు శకుంతుల, ఫోరం ప్రతినిధులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వినాయకచవితి రాట మహోత్సవం

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే: స్థానిక ఎంవీపీకాలనీ సెక్టారు-5 నివాసుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వినాయకచవితి ఉత్సవాల్లో భాగంగా రాట మహోత్సవం అత్యంత భక్తిప్రపత్తులతో నిర్వహించారు. సోమవారం ఉదయం ఎంవీపీకాలనీ సెక్టారు-5లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి సతీమణి సుజన, కుమారులు ఫణిభూషణ్, ప్రతాపరుద్ర, తెదేపా ప్రధాన కార్యదర్శి సి.వి.పట్టాభిరామ్ దంపతులు పాల్గొని పూజలు జరిపారు. పండితులు వీరిచే గణపతిపూజ జరిపించిన తర్వాత శాస్త్రయుక్తంగా రాటను ప్రతిష్ఠించారు.



రాటను ప్రతిష్టిస్తున్న ఎమ్మెల్యే సతీమణి సుజన

నేడు స్వధర్మ ట్రస్ట్ ప్రారంభోత్సవం

డాబాగార్డెన్స్: విజయ సుందర స్వధర్మ వేదిక ప్రారంభోత్సవం ఈ నెల 15న ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్లాటినం జూబ్లీ సెమినార్ హాల్‌లో నిర్వహించనున్నట్లు సంస్థ ప్రతినిధి భరత్‌కుమార్ తెలిపారు. డాబాగార్డెన్స్‌లోని వీజేఎఫ్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజిక, వైద్య, విద్య, సాహితీ రంగాల్లో విలువలు పెంపొందించేలా ఈ సంస్థ పని చేయనున్నట్లు తెలిపారు.

గౌతులచ్చన్న జయంతి ఉత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతులచ్చన్న 109వ జయంతి ఉత్సవాల గోడపత్రికను కేంద్ర సామాజిక న్యాయ, సాధికారత శాఖమంత్రి రాందాస్ దిల్లీలో తన కార్యాలయంలో ఆవిష్కరించారు. అఖిల భారత గౌడ సంఘం అధ్యక్షుడు పేరం శివనాగేశ్వరరావు, విశాఖ శ్రీశైన సంఘం అధ్యక్షుడు తోట వాసుదేవ్, రాష్ట్ర బీసీ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి పితాని ప్రసాద్, టిఎన్ఎస్ఎఫ్ జాతీయ సమన్వయకర్త శ్యామ్‌చంద్రశేషులతో కలిసి మంత్రి ఈ గోడపత్రికను ఆవిష్కరించారు. లచ్చన్న జయంతి ఉత్సవాల కన్వీనర్ ప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 16న హోటల్ గ్రీన్ పార్కుదరి లచ్చన్న విగ్రహం వద్ద ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు.



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి రాందాస్

విశాఖ తూర్పు

21న బీఎస్ఎన్ఎల్ అదాలత్

డాబాగార్డెన్స్, న్యూస్‌టుడే: డాబాగార్డెన్స్ బీఎస్ఎన్ఎల్ జి.ఎం. కార్యాలయంలో ఈనెల 21న అదాలత్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ జి.ఎం. నళినివర్మ తెలిపారు. జులై 31 వరకూ నమోదు చేసుకున్న ఫిర్యాదుదారులు ఈ టెలికం అదాలత్‌లో పాల్గొనవచ్చన్నారు.

గోపాల.. గోపాల



చిన్నికృష్ణులు ఉట్టికొట్టారు.. కోలాటాలతో మైమరిపించారు. కృష్ణుని చిలిపిచేష్టలను నృత్యరూపకాల్లో ప్రదర్శించారు. కృష్ణాష్టమి సందర్భంగా నియోజకవర్గంలోని పలు పాఠశాలల్లో.. ఆలయాల్లో ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణుని వేషధారణల్లో అలరించారు. ఆలయాల్లోనూ భక్తులు బారులు తీరారు. నిర్వాహకులు భక్తులకు వసతులు కల్పించారు. – న్యూస్‌టుడే, నియోజకవర్గ బృందం

గోపికల వేషధారణలో బచ్‌పన్ ప్లేస్కూలు చిన్నారులు



లిటిల్ డక్ లింగ్స్ ప్లే స్కూల్లో చిన్ని కృష్ణుల సందడి



జోడుగుళ్లపాలెం పురవీధుల్లో కోలాటం ప్రదర్శిస్తున్న విద్యార్థులు



గోపికా కృష్ణుని వేషధారణలో స్మార్ట్‌కిడ్స్ విద్యార్థులు



కృష్ణుడి వేషధారణలో చిన్నారి



హిడెన్‌స్ప్రౌట్ మానసిక వికలాంగ సంస్థ విద్యార్థుల కృష్ణాష్టమి వేడుకలు



పూజలు చేస్తున్న ఇసుకతోటలోని కృష్ణయాదవ్ సంక్షేమ సంఘం ప్రతినిధులు

గురుకుల కళాశాలను సందర్శించిన దళిత సంఘం

ఆరిలోవ, న్యూస్‌టుడే: నగరంలోని శ్రీకృష్ణాపురం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను విశాఖ జిల్లా దళిత కులాల సంక్షేమ సంఘం నాయకులు సోమవారం సందర్శించారు. జిల్లా అధ్యక్షులు పతివాడ రాంబాబు, గౌరవ అధ్యక్షులు ప్రసాదరావు, గ్రేట్ అధ్యక్షులు వెంకటరమణ, ప్రతినిధులు కోటేశ్వరరావు, ప్రకాశరావు తదితరులు పాఠశాల భవనాలను పరిశీలించారు. అసౌకర్యాల మధ్య విద్యార్థులు ఉన్నారని, బల్బులు, ఫ్యాన్లు సరిగ్గా పనిచేయడం లేదన్నారు. 5వ తరగతి విద్యార్థులకు ఇంతవరకూ బోధనా సిబ్బందిని ఏర్పాటు చేయలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రిన్సిపల్ కోటేశ్వరరావుతో చర్చించారు.



పాఠశాల స్థితిగతులపై ప్రిన్సిపల్‌తో చర్చిస్తున్న దళిత నాయకులు

వైభవంగా కనకమ్మ తొలేళ్ల ఉత్సవం

ఇసుకతోట, న్యూస్‌టుడే : పాత వెంకోజీపాలెంలోని రాధాకృష్ణ సేవాసంఘం, సీతారామ సేవా సంఘం, శెట్టి బలిజసేవా సంఘాల ఆధ్వర్యంలో తొలేళ్ల ఉత్సవం వైభవంగా జరిగింది. మంగళవారం జరిపే జాతరలో భాగంగా సోమవారం ఉదయం నుంచి అమ్మవారికి పూజలు నిర్వహించారు. గ్రామ పెద్దలు, సంఘం సభ్యులు కలిసి అమ్మవారిని ఆలయం నుంచి ఘటాన్ని మోస్తూ వీధుల్లో ఊరేగించారు. సంఘాల అధ్యక్షులు, సభ్యులతో పాటు గ్రామంలోని పెద్దలు, యువకులు నేలడప్పులకు నృత్యాలు చేస్తూ సందడి చేశారు.

CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING, FLOORINGS, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURERS, DRIVING SCHOOLS, TAILORING, PAINTS, BABY CARE, FURNITURE FOR SALE, SWEETS, HOME DELIVERY, LOSS & FOUND, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS, ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESSCELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS

EENADU THE EASY WAY CLASSIFIEDS

EDUCATION

S.V.J. AGL Polytechnic College Kaviti - Srikakulam. Seats Available AGL DIP (AD) we need English Lecturer. Cont: 9440212469.

JOB TRAINING

HEALTH CARE

AYURVEDIC

యోగఋషి స్వామి రామ్‌దేవ్‌గారు ఆశీర్వాదంతో పతంజలి చికిత్సాలయం డాబాగార్డెన్స్ BSNL ఆఫీసు ప్రక్కన అన్ని అసాధ్యమైన రోగాలకు ఉచిత చికిత్స సం॥ © 9701678961.

REAL ESTATE

HOUSE FOR SALE

Duplex Houses Proposed At Tagarapuvalasa 3 BHK 44 L Onwards & Vuda Plots In Gated Community. 9848426532

LAND FOR SALE

54 సెంట్లు స్థలం అమ్మకమునకు కలదు. తార్ రోడ్డు ఫేసింగ్, బెండిగేట్ దగ్గర, పలాస-కాశీబుగ్గ. సంప్రదించండి: 9110362361.

PLOT FOR SALE

534 Sq.Yds Vuda Plot, 80/60, W/F 40 Ft Rd 50 Metres from 300 Ft Rd, 10 KM from Kotahavalasa, Towards Vijayanagaram. For Sale @ 30 Lakhs. Resonable Price Genuine Proerty & Execellent for Investment. © 9490831232, No Mediators.

PERSONAL CLASSIFIEDS

బ్రాహ్మణులకు మాత్రమే: శ్రీలక్ష్మీగణపతి జ్యోతిష్య & వధువు మంచి దుర్లభమైన శాకాహార వంటలు చేయబడును. వంటబ్రాహ్మణులు లభించును. మాశికములు, సంవత్సరీకములు చేయుకొనుటకు మావద్ద వసతి కలదు. © 9396559322.

JOBS

Wanted for Offshore Engineers, Accountant, Computer Operator, Fire & Safety, Welders, Electrician, Plumber, Fitter, Helpers. Cont: 70457 37533, 96207 70082.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

Xuv 500 W8 Sports Limited Edition New Tyres Insurance Till July 2018 Contact: 9246614167.

VEHICLES WANTED

Wanted 2016/ 2017, Model Indica, Zest, D-Zire Vihicles for Monthly Basis 2000 K.M. (P.M) © 7702011223/ 7794948145/ 7095766333

BUSINESS SERVICES

వ్యాపారం ప్రారంభించాలనుకున్న స్త్రీలకు, టెక్నాలజీ గ్రాడ్యుయేట్లకు కేంద్ర ప్రభుత్వ ఉచిత శిక్షణ, ఆగస్టు 21 నుండి, 24 రోజులు, 9441834349.

BUSINESS OFFER

Business Opportunity: Idea Post Paid Distribution investment: 50K Ph: 98481 03505.

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే పేపర్ ప్లేట్స్ తయారుచేసే మెషిన్లు కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు, Govt. రిజిస్ట్రేషన్. సాయి విగ్నేష్ ఏజెన్సీస్, © 77310 89570, (నో ఛార్జెస్).

తక్కువ పెట్టుబడితో ఇంట్లోనే ఉంటూ ప్లాస్టిక్ వస్తువులు (మూతలు) తయారు చేయండి, తయారైన సరుకు మేమే కొంటాం, అగ్రిమెంట్ కలదు. Govt. రిజిస్ట్రేషన్. © 90302 68788, రాజమండ్రి.

స్వయంఉపాధి ఇంట్లోనే పేపర్‌ప్లేట్లు తయారు చేసే మిషన్స్ కలవు. ముడిసరుకు ఇస్తాం ఆయా తయారయినవి మేమే కొంటాం అగ్రిమెంట్ కలదు. జనని ఏజెన్సీ వైజాగ్ © 8179333185 (నో ఛార్జెస్)

FOR SALE

Institute Highly reputed & Running Successfully for 20+ yrs. A/C Class rooms, Com. lab, with all infra-structure Old Gajuwaka © 8015816044, 9886433122.

ELEVATORS

Lift Repair / Maintenance AMC of Any Make & Anywhere Door Step Service with highly exp. Company Staff © 9490163128, 9490163120.

BUILDING & CONSTRUCTION

BOREWELLS

కావేరి బోర్‌వెల్స్ 7-8-17 నుండి పునఃప్రారంభించబడినది. కస్టమర్లకు, ఫ్రెండ్సుకు శ్రేయోభిలాషులకు ఎప్పటిలా సహకరించవలసినదిగా కోరుచున్నాము. © 9618156756, 9393777468.

COMPUTERS

కేవలం 2 Hoursలో కంప్యూటర్ రిపేర్ చేయబడును. మా వద్ద IInd hand Laptop & Computers అమ్మబడును, కొనబడును. Cont: 9866321992.

COMPUTER EDUCATION

Govt కంప్యూటర్ ట్రైనింగ్ నిమిత్తం GVMC పరిధిలో సొంత ఇన్‌స్టిట్యూట్స్ (15 కంప్యూటర్స్+ క్లాస్ రూం) కలిగివున్నవారు లేదా నూతనంగా ప్రారంభించదలచినవారు వెంటనే Con: 9441377716.

EDUCATION

పారా మెడికల్ డైరెక్ట్ అడ్మిషన్స్ 3 yrs. B.Sc. (MLT), GNM, *2 yrs. MLT MPHW Ophthalmictech, Qlf: Inter/ 10th KGHలో ప్రాక్టికల్స్ SC/ST/BCలకు స్కాలర్‌షిప్ AP Govt. సర్టిఫికెట్ కౌన్సిల్ ఇంటర్ బోర్డ్ Rec. © 0891-2535337, 9000049949.

TUITIONS

"AIMS Home Tuitions" LKG- XII (ICSE/ CBSE/ SSC) Inter (MPC/ BiPC/ MEC) M.Com, IIT- JEE/ NEET/ MBBS/ B.Tech (all BR) by IITians. © 9247518007.

SPOKEN ENGLISH

సులభమైన పద్ధతిలో Spoken English and Spoken Hindi నేర్పించబడును. © 9493101424, 8341880898.

HEALTH CARE

బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితముగా ఇవ్వబడును. సం॥ 96030 55647,79953 92747.

WEIGHT LOSS CENTERS

వెయిట్‌లాస్‌లో భాస్కరశర్మగారికి సాధ్యమవుతున్న రిజల్ట్. 3 నెలల్లో 30 Kgs తగ్గిన వారు కూడా ఉన్నారు. నీరసం లేకుండా ఫీజిక్ & మెడల్ షేప్‌తో. 3 డేస్ ఆఫర్ 50% డిస్కౌంట్. Ph: 9666684295.

5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళనొప్పులు తగ్గుతాయి. Ph: 9059320974

HOME NEEDS

PEST CONTROL

No Smell, No Polution Genuine & Safe. Govt. Licenced Spl. in Termite & Cockroach Coastal Pest Control. Ph: 0891-6532121, 8121219307.

Pest Masters India (Bayer Network Partner & ISI Certified) Call: 9866544868 for Pest Control Services (Termite, Cockroach etc.).

Pest Control Corporation WHO Fellowship ద్వారా, విదేశాలలో CFTRI మైసూరులో శిక్షణ M.Sc డిగ్రీ కీటక శాస్త్రవేత్త పర్యవేక్షణలో చెదల నివారణ. © 9490753390.

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

CHANGE OF NAME

I NOOLU KANAKA DURGA D/o. N. Satyanarayana. My Old name can change my new name is PADMANA BHUNI KANAKA LAKSHMI W/o. P.V.V. Narasimha Rao. Address: D.No. 20-59, Velampeta, Pendurthi, Visakha - 531173

PROFESSIONAL SERVICES

ASTROLOGY

నాడీ జ్యోతిష్యం.... మీ చేతిబొటన వేలి ముద్ర ఆధారంగా తాళపత్ర గ్రంథం నుంచి మీ జీవిత విశేషములు చెప్పబడును. మార్గదర్శి చిట్స్ ఎదురుగా, NAD, వైజాగ్-9. 9490305577, 9000570275.

PEOPLE CARE

OLD AGE HOME

Elders Home Medical & 24 Hrs. Nursing Care Bedside Attenders & Home Care Service & Physiotheraphy. 8790449799, 9010392178.

వృద్ధాప్యం పక్షవాతం సైతో మంచాన ఉన్నవారికి 24 గం॥ ఆయా, మెడికల్, నర్సింగ్ ఫిజియో మీ ఇంటి వద్ద మీ ఈస్ట్‌పాయింట్ కాలని భవాని ఓల్డేజ్‌హోమ్‌లో © 8885258684

రామకృష్ణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులకు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు అనువుగా ఆయాలు/ అటెండర్లను మీ ఇంటికి పంపగలం. © 9553731122/ 9640751122.

మన గాజువాకలో గల సిటీఓల్డేజ్ హోంలో వృద్ధులకు, బెడ్ పేషెంట్లకు మంచి వాతావరణంలో రుచికరమైన భో॥ 24 గం॥ డా॥ నర్సింగ్, ఆయా సేవలు మా హోంనందు అందించబడును. 7,000 నుండి మొదలు. © 9100817761/ 62

మదర్ & ఫాదర్ ఓల్డేజ్‌హోం & హోంనర్సింగ్ సర్వీసెస్ గురుద్వార జంక్షన్ వద్దవున్న మా ఓల్డేజ్‌హోంలో డాక్టర్ పర్యవేక్షణలో వృద్ధులకు, బెడ్ పేషెంట్లు ఆత్మీయసేవలు & మీ ఇంటివద్దకే నర్సింగ్ సేవలు. © 7794948777.

గోల్డెన్ హెల్త్‌లైన్ ఆర్మీ డాక్టర్లచే 1979 నుండి ఇండియాలో అతి పెద్ద రిటైర్మెంట్ హోమ్ చైన్, వృద్ధులకు హోం నర్సింగ్, హాస్పటల్ & ఆశ్రమ సేవలు, ద్వారకానగర్. © 9248514644, 9290635086.

REAL ESTATE

Vizagలో ఇళ్ళు/ స్థలాలు/ షాపులు కొనాలన్నా, అమ్మాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా/ తీసుకోవాలన్నా, కన్‌స్ట్రక్షన్ & ఇంటీరియర్ వర్క్స్ కలవు సంప్ర: @ Naidu. © 9676756777.

రణస్థలం నేషనల్ హైవే రోడ్డు ప్రక్కన 4 లక్షల రూ॥కు ఉడా LRS Plot స్పాట్ రిజిస్ట్రేషన్. ఇండివిడ్యువల్ హౌస్ 12 లక్షలు. 4 సం॥లలో రెట్టింపు అవకాశం. 7661970899, 7661973283.

FLAT FOR SALE

Mini Gated Community @ Madhurawada 1400 SFt 5th floor W/F 3BHK semi fur-nished ready to occupy (www.srisanthi.com) Contact: 8886444000.

VZM Luxury 2BHK & Commercial Space for Sale Ready to Occupy. SBH Bank backside, VUDA Colony, VZM. © 9059686336 / 9849460379.

3 BHK Flat 1463 Sft. South Facing at Plot No.67, Doctors Colony, Seethammadhara. Ready to Occupy. Ph: 9866611179, 9640755318.

Ready to occupy 950 SFt New Delux 2 B/R Flat E/F, Lakshmi Narsimha Theatre Backside, Bapuji Nagar, 104 Area. 2 Wheel Park. © 9948242657.

S.V.S. Builders, 3 BHK Flats for Sale. Children Park and Walking Track, Nr. P.M.Palem Last Busstop. © 9533922792, 9959382009.

3 BHK, E/F, 100 Ft. Road Facing Flat, Mithilapuri VUDA Colony, PRS Rama Towers, 2nd Flr., Madhurawada. 9849084355, 9959189814.

2 BHK 1030 Sft. 62 Sq.Yds. Undivided Share + Car Parking North East Entrance, 2nd Floor in Maurya Madhur Apts. @ B.S. Layout. © 7013439955.

1 BHK Flat 525 SFt E/F 2nd Floor Sai Krupa Enclave @ 80 Feet Road, Akkayyapalem. Contact: 9052069708.

Ready to Occupy 2 BHK Deluxe Flat for sale, Lift, Car Parking, Generator, CC cam's, Solar, Fire Safety, OHWTC Etc. Adarsh Nagar. Opp S-Convention Beside Royal Enfield Bullet Show Room. Vizianagaram. 9177066989.

గోపాలపట్నం మెయిన్‌రోడ్‌కు దగ్గర (శంకరాహాల్ ప్రక్కన) 2 B/R 900 Sft. వైభవ్ ఎన్‌క్లేవ్ నందు ఫ్లాట్ అమ్మకం. కార్ పార్కింగ్ కలదు. 9948551133; 8332982906.

సుజాతనగర్ 80' రోడ్ శతాబ్దినగర్‌లో 1st ఫ్లోర్‌లో 2 BHK 1040 Sft. N/F డీలక్స్ ఫ్లాట్ అమ్మకం. రెడీటు ఆక్యుపై. 7093899669, 9440418807.

HOUSE FOR SALE

3 BHK 2600 Sft. Deluxe Duplex Houses for Sale with Car Parking (VUDA) at Chinamushidiwada. © 9848215235, 0891-2558326.

Madhavadhara New Dplx House for sale 140 Sqds Nr. to Highway W/F with Granite Staircase Car Park. Cont: 8374048749.

పెందుర్తి LIC కాలనీలో 166 చ॥గ॥లో W/F - 30 F' రోడ్డుతో 2B/R డీలక్స్ క్రొత్త ఇల్లు అమ్మకం. రెడీ టు ఆక్యుపై. లోన్ సౌకర్యం. © 7013043296.

స్కూల్‌బిల్డింగ్ అమ్మకమునకు కలదు. కొత్తవలసలో స్కూల్/కాలేజీలకు అనుకూలంగా ఉండే 2200 గజముల స్థలంలో 70x50 సైజ్ బిల్డింగ్ అమ్మకమునకు కలదు. © 9100179427, 9491782303.

పెందుర్తి జం॥ LIC కాలనీలో 133చ॥గ॥ W/F క్రొత్త డూప్లెక్స్ ఇల్లు - 3 BHK అమ్మకం. రెడీ టు ఆక్యుపై. లోన్ సౌకర్యం. © 8328653331.

గోపాలపట్నం L.G. పాలిమర్స్ దగ్గరలో 175 చ॥గ॥లలో 3 ఫ్లోర్ న్యూ బిల్డింగ్ ఆమ్మకానికి కలదు. (నో బ్రోకర్స్) © 9912883788 / 9348388699.

అనకాపల్లి ఆనందిని హోమ్స్‌లో ఉడా అప్రూవ్డ్ లేఅవుట్ నందు విల్లాస్ ఫర్ సేల్. 26 లక్షలు నుండి Cont: 9502839924, 9848039898.

LAND FOR SALE

200 Sq.Yds. W/F @ 15 లక్షలు. అడవివరం నుండి శొంఠ్యాం చెక్‌పోస్ట్ మెయిన్‌రోడ్ ఫేసింగ్ లే-అవుట్ క్లియర్ టైటిల్ Own Plot. © 9491004567.

PLOT FOR SALE

VUDA Approved Plots in 40 Acres Mega Gated Community @ Mopada, Nr. Raghu Engg. College, Spot Reg. Ph: 9885560110.

23 Lac Indp. Houses Villas & Open plots with LP 102/16 Gtd. comm layout @ R. Tallavalasa Nr. Anandapuram 9000015167, 7995554239.

HIG VUDA Plots sale 417 + 421 = 838 Sq.Yds South Facing Fullsite / Partly Nr. Timpany School, Gajuwaka A to Z Real Estate. © 9542156666.

100 S.Yds N/F(70x15) St.Anthony School Rd Jagadamba Behind MORE Cost: 50Lks Phone: 9966612004 /9912918175

5.35 Lacs VUDA Approved Plots (80' Road Facing) At Gandigundam. Just 2 Km To Pendurthi - Anandapuram Highway. Free Site Visit Call: 8639273289

VUDA Plot E/F 400 Sq.Yds. at Tagarapuvalasa N/R Oakridge School, Per Sq.Yrd. 4200/- Spot Registration. Con: 9885138848.

VZM మున్సిపాలిటీ పరిధిలో కేవలం 2 కి.మీ॥ దూరంలో ఇళ్లు కట్టుకొనుటకు ఉడా అప్రూవల్‌తో అద్భుతమైన డెవలప్ చేసిన లేఅవుట్‌లో తక్కువ ధరలో ప్లాట్స్ కలవు. © 9246877724.

విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ. దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్డు దగ్గర ప్లాట్లు. చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సంప్ర: 92464 60822.

ఒంగోలు దక్షిణ జాతీయ రహదారి ప్రక్కన సంఘమిత్ర హాస్పిటల్ సమీపంలో పోస్టల్ కాలనీలో 36 గదుల లేక 6 సెంట్ల ప్లాట్ అమ్మబడును. సంప్ర: © 9491701607, 8500617180.

కొత్తవలస రైల్వేస్టేషన్‌కి అత్యంత సమీపంలో ఇల్లు కట్టుకొను వీలుగా ఉడాప్లాట్లు 5,20,000/- మాత్రమే స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్ సం॥ © 7036322810.

వసుంధర ఎస్టేట్ VZM గొట్లాంలో ప్రపోజ్డ్ సెంచూరియన్ యూనివర్శిటీకి ఆనుకొని ఉన్న లేఅవుట్‌లో 100 గజాలు ఇంటిస్థలం 2.5Lకే EMI సదు॥ © 9494518797.

100 గజాలు రూ॥ 3,80,000లు మెయిన్ రోడ్డుకి ఆనుకొని సబ్బవరం మరియు అనకాపల్లిలో అతి తక్కువ ధరలో ఇళ్ళ స్థలాలు కలవు. © 8143172737.

VUDA Plots @ ఆనందపురం Nr. to హైవే దువ్వాడ Near రైల్వేస్టేషన్, బ్యాంక్ లోన్స్ కలవు. ఇండివిడ్యువల్ హౌసెస్ / విల్లా ప్లాట్స్. 7997210999, 7013748872.

వైజాగ్ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్ దగ్గరలో NH5 ఫేసింగ్ మరియు ఆనందపురం దగ్గరలో ఉడా ప్లాట్లు EMI పద్ధతిలో బ్యాంక్ లోన్‌తో అమ్మకం. 9948988773.

విశాఖలో ఉడా ప్లాట్లు పెందుర్తి, ఆనందపురం, భోగాపురం, పైడిభీమవరం, శ్రీకాకుళం & లంకెలపాలెం హైవే ఆనుకొని వాయిదాలు / స్పాట్ రిజిఃతో కలవు. శ్రీదివ్య 9949129054.

అనకాపల్లి కమర్షియల్ ఏరియాలో ఇండిపెండెంట్ 110 Sq.Y.లో G+2 హౌస్ అమ్మకమునకు కలదు. బ్యాంకు లోను సదుపాయం కలదు. 9396496311.

6 నుండి 7 సం॥ గల టేకు చెట్లతో అనకాపల్లి - చోడవరం 200 అడుగుల రోడ్‌ని ఆనుకొని మామిడిపాలెం సమీపంలో 120 గ॥ ప్లాట్స్ కలవు. © 9959681719.

గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్ భోగాపురం NH-5 హైవేకి దగ్గరలో గేటెడ్ కమ్యూనిటీ ఉడా లేఅవుట్ LPతో స్పాట్ రిజిస్ట్రేషన్ ప్లాట్లు అమ్మకం. © 7396535079.

సిరివెంకటేశ్వరవారి VUDA ప్లాట్లు @ ఆనందపురం, భీమిలి, తగరపువలస, భోగాపురం, దాకమర్రి, అచ్యుతాపురం స్పాట్ రిజి॥ © 9246667272, 9246267272.

స్వర్ణ సిద్ధిరస్తు... వైజాగ్ to విజయనగరం గేటెడ్ కమ్యూనిటీ with L.P. నం./ బ్యాంక్ లోన్ ఇండ్ల స్థలములు LIG, MIG, HIG & విల్లాస్. ఫ్రీ రిజిస్ట్రేషన్. ఈ వారం మాత్రమే. © 8978445498.

విశాఖ స్మార్ట్‌సిటీ VADA, DTCP లేఅవుట్‌లో L.P. No.తో భోగాపురం ఎయిర్‌పోర్ట్ దగ్గరలో & కొత్తవలసలో అన్ని Develop ప్లాట్లు 100% లోన్. © 9440744821

సింహాచలం దరి పైనాపిల్‌కోలని, వాంబేహౌసెస్ ప్రక్కన 215 చ॥గ॥లు S/F స్థలం అమ్మకం. 8499917277, 9885226799.

సుజాతనగర్ Near 80' రోడ్ శతాబ్దినగర్‌లో E/F వుడా 227 చ॥గ॥ స్థలం అమ్మకం. 7093899669, 9440418807.

VUDA Plots @ ఆనందపురం, తగరపువలస "Y" జం॥, హైవే దగ్గరలో & అచ్యుతాపురం, దువ్వాడ 70% బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 9394293035, 8520959916.

దువ్వాడ రైల్వేస్టేషన్ నుండి సబ్బవరం వెళ్లే 100 అ॥ రోడ్డుని ఆనుకొని గొల్లలపాలెం వద్ద గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్‌లో VUDA ప్లాట్స్ కలవు. 9154146234, 8498813456.

విశాఖజిల్లాలో అతి తక్కువ ధరలో బస్ సౌకర్యంతో విలేజ్ ఆనుకొని ఇంటి స్థలం చ॥గ॥ 1100/-కే విత్ ఓ.జి.తో & DTCP అప్రూవల్ ప్లాట్స్ 1600/-కే © 8121532500.

COMMERCIAL SPACE FOR SALE

500 SFt North Facing Deluxe Office Space for Sale at Sankaramatam, VSP @ 20 Lakhs only. Cell: 9848194304.

Continued on Page No 7

CLASSIFIEDS

IRON & CEMENT, EYE CARE, COOKING, FLOORINGS, YOGA & MEDIDATION, BEAUTY PARLOUR, DIABETIES, HOUSE KEEPING, COURERS, DRIVING SCHOOLS, TAILORING, YOGA & MEDIDATION, PAINTS, HOMEO, CEMENT, ELECTRICAL, KEEPING, ASTROLOGY, HOROSCOPE, THANKS GIVING, CELL PHONES, SCHOOL UNIFORMS, GENERATORS, ELECTRICAL, FURNITURE FOR SALE, SWEETS, MESSCELL PHONES

LEASE

For Lease/ Full or Part 16200 SFt Warehouse/ C & F/ Packaging/ Fishing Logistics/ Industry Space & Corrigated Box Manufacturing Unit for Sale at Autonagar, Gajuwaka, Vizag. ✆ 9133944583.

LEASE / RENT

4000 Sft. Shed for Lease/Rent Near Gambheeram Anandapuram Mandalam. Interested Party's Cont: 8555938676.

Storage Godown covered area 3300 Sqft (30x40) with open Access space 3750 Sqft (34x110) at St. Mary School, Nr. Goodshad Jn, VZM. Ph: 9704253195.

WANTED

Wanted Plot / House 200 to 450 Sq.Yds. East Facing only in MVP, East Point, L.B. Colony, Pandurangapuram, Pedawaltair, Doctor's Colony. ✆ 9550099366 / 9441986444.

LEASE / SALE

SALE / LEASE
(Commercial Space)
1750 Sft. Commercial Space, 3rd floor in Audi Show Room Complex, Near Swarnabharati Stadium
9848196248
9951307380

REPAIRS

శ్రీసోనోవిజన్ ఎలక్ట్రానిక్స్ మీ ఇంటి వద్దనే TV, LCD, LED మైక్రోఒవెన్, వాషింగ్‌మిషన్ A/C, ఫ్రిజ్, 1 Yr వారంటీతో రిపేరు చేయబడును. ✆ 9640857599.

TV REPAIR

మీ కలర్ TV రిపేరా? అదే రోజు అన్ని కంపెనీల TV, LCD, LED, మైక్రోఒవెన్స్, వాషింగ్‌మిషన్స్, AC, ఫ్రిజ్స్ రిపేరు. 1 Yr సర్వీసు వారంటీ. DK ఎలక్ట్రానిక్స్. ✆ 9640625140.

9989962939 TV రిపేరా? 1 ఫోన్ కాల్‌తో మీ ఇంటి వద్దనే Ex-Enggచే TV, LED, LCD, A/C, ఫ్రిజ్స్, వాషింగ్‌మెషిన్స్ స్పాట్ రిపేరు. (25 సం॥లు సంస్థ) 5 Yrs వారంటీ. చార్జీ 49/-. SS ఎలక్ట్రానిక్స్.

TO-LET

N/E Corner 2 Storied House 10 BR All amenities Sector 9 MVP for Corporate Office cum Guest House ✆ 9490416336 / 9619007436.

24x45 (1080 Sft) Commercial Space Suitable for Banks, Offices, Showrooms. Beside ICICI Bank, Kothagraharam Junction, VZM. C: 9441013706.

COMMERCIAL

120 Sft. 1st Floor Shop for Rent. Opp. Jagadamba, VSP. 0891-2551602, 9490229842.

గాజువాక కణితిరోడ్డులో ఆఫీస్ / బ్యాంక్స్ / కమర్షియల్‌గా అనుకూలంగా ఉన్న (30x30) 90 Sq.Ft. అద్దెకివ్వబడును. ✆ 9848277803.

SECONDS SALE

ఫేన్సీషాపు ఫర్నీచర్స్ గ్లాసుతో తయారుచేయబడిన రెండు కౌంటర్లు కబ్బోర్డ్లు అమ్మబడును. Cont.: 9248770753, 7036546128.

JOBS

Sree Satyanarayana Spinning Mills Ltd. Tanuku. Needs M.Com With 15/20/25 Yrs. Experience as A.O/A.M/G.M (F&A). sssmills.tanuku@gmail.com

Wanted Beautician 11 AM to 5 PM Good Salary, Simhagiri Skin Hair Slim Clinic Gajuwaka, VSP-26. 9849333115, 8497991115.

Wanted for a reputed Company in Vizag (1) Accounts Manager 5 yrs Exp (2) Accounts Assistant & Sales Executive 2 years. Exp. Send resume to mahesh@shantiautomotives.com, ganeshagrawal239@gmail.com.

Wanted Idea Postpaid: Experienced Telecallers Salary: 8000/- Ph: 9848103505.

Wanted Lecturers with M.B.A./M.Sc/B.Sc (Home Science) Qualifcation to work at Sagarnagar Vizag ✆ 9550784498, Apply to rkvizag9@gmail.com.

JCB Dealer of Odisha required the (1) Service Manager (2) Service Engineer (3) Parts Manager (4) Parts Executive Exp: 2 yrs. Mail: mahesh@shantiautomotives.com ganeshagrawal239@gmail.com

Wanted Marketing Executives for Readymade Garments to Travel Districts and Collect Orders. Age: No Limit. ✆ 9550283497.

Urg. Req. for NSS (P) Ltd. 1) Telecaller / Receptionist 2) B.M.E. 3) H.R. English & Hindi must. Computer knowledge Preferred. Walk-in 15th-18th Aug. ✆ 9989981775, 8187854367.

Urgent Required Accountants, Admin Technicals & Computer Operator Freshers / Exp. Q.: Inter any Degree / PG. ✆ 9290527180 / 9603868850.

Idea Cellular Ltd. Require Sales executives for Postpaid Sales. Exp 1 Year Min. Sal: 15000+ Incentives. ✆ 9848103087.

Wanted Apartment Sales Promoters and Telecallers Walk in with Resume Happy Homes Old ITI Junction, Near NTR Statue Kancharapalem, VSP ✆ 9491252299/ 9491352299.

Software, Banks, Abroad Airport, Govt Outsourcing Tech Support Pharma Local Jobs. Qual: 10 to PG ✆ 8499012143.

18 సం॥రాల నుండి 40 సం॥రాలు వయస్సు గల నిరుద్యోగ యువతీ యువకులకు PMKVY ప్రోగ్రాం ద్వారా హోటల్ మేనేజ్‌మెంట్ రంగంలో వైజాగ్ నందు ఉచిత శిక్షణ. ఆపై ఉద్యోగం కల్పించబడును. సం॥ 9505056509, 7995057636.

Wanted Accountants: రియల్ ఎస్టేట్ రంగంలోనే సంచలనం సృష్టిస్తూ రాజమండ్రి - విజయవాడలలో అనేక వెంచర్లు, అపార్ట్‌మెంట్స్ నిర్మిస్తున్న రాకీ అవెన్యూస్‌లో పనిచేయుటకు కనీసం 10 సం॥లు అనుభవం మరియు అర్హత గల 1) సీనియర్ అకౌంట్స్ మేనేజర్-1, 2) మేనేజర్ అకౌంట్స్-1, 3) అకౌంటెంట్స్-2, 4) అసిస్టెంట్ అకౌంటెంట్స్-2 కావలెను. మంచి జీతం. సెల్: 77025 95588, 77029 15577.

BS now in Team Building M/F Spot Recruitment as managers and PA to BS. Types bhaskara sharma in youtube. Contact. Cell: 9666684295.

Apollo Med skills (ఆరిలోవ) ద్వారా ఇంటర్, డిగ్రీ చదివిన విద్యార్థులకు Dialysis Cardiac Care, OT కోర్సులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది. ✆ 9030355699 / 9030355799.

గాజువాక విశాఖ డిఫెన్స్ అకాడమీ మెస్‌లో పనిచేయుటకు హెల్పర్స్ (M) కావలెను. మంచి జీతం, భోజన వసతి కలదు. & లేడి హెల్పర్స్ సా॥ 5 to 9.30 PM కావలెను. 9030044105.

మీ జిల్లాలోని, ప్రముఖ కంపెనీలకు సూపర్ వైజర్స్, ఇన్‌చార్జీలు, హెల్పర్స్, ప్యాకర్స్ కావలెను. జీతం: 17000/- + O.T లు, భోజనం+రూమ్ Q. 5th-Degree ✆ 8142900853/ 8297786201

అనుదీప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్స్ DTP, సాఫ్ట్‌స్కిల్స్ స్పోకెన్ ఇంగ్లీష్‌లో శిక్షణ మరియు ఉపాధి అవకాశాలు కల్పించబడును. NSDC సర్టిఫికేట్ ఇవ్వబడును. 7893378863.

కంప్లీట్ సెల్‌ఫోన్ రిపేరింగ్ (or) కంప్యూటర్, ల్యాప్‌టాప్ రిపేరింగ్ ట్రైనింగ్ ఇచ్చి వెంటనే మా ద్వారా ఖచ్చితమైన జాబ్ (or) వర్క్ ఇవ్వబడును. సేలరి: 10-30 వేలు. ✆ 7661919418.

ఫీల్డ్ ఆఫీసర్ కావలెను. సెక్యూరిటీ ఆఫీస్‌నందు పనిచేయుటకు ఎక్స్‌సర్వీస్‌మెన్‌కు ప్రాధాన్యత. జీతం 10,000/- to 12,000/- టైం: 10 AM to 6 PM ✆ 80996 07878.

అవకాశాలకోసం ఎదురుచూస్తున్నారా? అయితే 40 సం॥లుగా 160 దేశాల్లో అభివృద్ధి చెందిన ప్రముఖ International Companyలో P/T 10 వేలు, F/T 20 వేలు ✆ 72869 30135.

World Best Opportunity ప్రముఖ MNCలో P/F టైమ్ జాబ్స్. Any Qlf: Age: 18+ Contact: 7382221787.

మొబైల్ క్యాంటీన్‌లో వెజ్ & నాన్‌వెజ్ వంటలు చేయుటకు కుక్ కావలెను. Contact: 7075887539, 9494666228.

ఇంటిపని, వంటపని చేయుటకు 35 సం॥లోపు ఆడపనిమనిషి గోపాలపట్నం ఏరియాలో పనిచేయుటకు కావలెను. Ph: 7989736746.

రెడీమేడ్ షాపులో అనుభవం గల స్టాఫ్ కావలెను. జెంట్స్ 7000/-+ 4+2 వీక్లీఆఫ్+ సేల్స్ ఇన్సెంటివ్స్= 10,000/- లేడీస్ 6,000/-+ 4+2 వీక్లీఆఫ్+ సేల్స్‌ఇన్సెంటివ్స్= 9,000/- హెల్పర్స్ 5,000/- తిలక్ గార్మెంట్స్, ద్వారకానగర్, వైజాగ్. ✆ 7659961994.

ప్రముఖ అంతర్జాతీయ కంపెనీలో ఎటువంటి ఫీజు లేకుండా పనిచేస్తూ పార్ట్‌టైం 15,000/-+ ఫుల్‌టైం 40,000/-+ వరకు సంపాదించుకునే చక్కటి అవకాశం. ✆ 8008857934.

MARKETING / SALES

Wanted Experienced Sales Boys at Wholesale Readymade Garments Best Garments, Dabagardens. ✆ 9550283497.

Walk-in Int. for Marketing Executives (M/F). Qul.: 10th or above. Earn upto 6500/- to 7,000/- P.M. ✆ 8978804612 / 9705187013.

FACULTY / TEACHERS

Wanted Teachers for Physics & Social to Teach 8th to 10th Full Time or Part Time Pragathi High School, Duvvada. 9849019234.

DRIVERS

డ్రైవర్స్ కావలెను. బ్యాడ్జ్ నెం కల్గిన డ్రైవర్స్ కావలెను. 24 గం॥ డ్యూటీ, 24 గం॥ రెస్ట్, జీతం: 24 గం॥ డ్యూటీ - రో॥ 800/- ESI + P.F కలదు. ✆ 7702011223/ 7794948145/ 7095766333

MEDICAL

Medical Job Fair Wanted BHMS Doctors Requirement of BHMS Doctors for Corporate Homeopathy Clinic. Best Salary With Accomodation for More Details ✆ 9052542325

SECURITY GUARDS

Wanted Security Guards Xth Pass good Salary ESI EPF Contact: OPDSS (P) Ltd. ✆ 9885325735.

TOURS & TRAVELS

కావేరి పుష్కరాలు, మొదటిరోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే గోవా & కర్ణాటక 20 క్షేత్రాల AC యాత్ర Sep 4న & తమిళనాడు శ్రీరంగంలో పుష్కర స్నానమాచరించే రామేశ్వరం 30 క్షేత్రాల AC యాత్ర Sep 15న. ✆ 98662 46466.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రూ.5 లక్షల సిగరెట్ ప్యాకెట్లు స్వాధీనం

ముగ్గురు నిందితుల అరెస్టు

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక సినిమాహాలు కూడలిలో ఒక గోదాము నుంచి రూ. 5 లక్షల విలువైన సిగరెట్ల బాక్సులు చోరీ చేసి తప్పించుకు తిరుగుతున్న ముగ్గురు నిందితులను గాజువాక క్రైం పోలీసులు సోమవారం అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. పోలీసుస్టేషన్లో ఏర్పాటు చేసిన సమావేశంలో క్రైం ఏసీపీ ఫల్గుణరావు, సీఐ కె. పైడపునాయుడు వివరాలు వెల్లడించారు. ఈ నెల 10న సినిమాహాలు కూడలి గాంధీనగర్‌లో ఒక గోదాములో 11 కార్డు బోర్డు బాక్సుల్లోని చార్మ్స్ సిగరెట్టు ప్యాకెట్లు చోరీకి గురైనట్లు గాజువాక క్రైం పోలీసులకు ఫిర్యాదు అందింది. విచారణలో ముగ్గురు పాతనేరస్తుల పాత్ర ఉన్నట్లు నిర్ధారణకు వచ్చిన పోలీసులు వారిపై నిఘా ఉంచారు. సోమవారం చోరీ సొత్తు అమ్మేందుకు ఏర్పాట్లు చేస్తుండగా వీరిని పట్టుకొని రూ. 5లక్షల విలువైన సిగరెట్ ప్యాకెట్లు, రెండు మోటారు సైకిళ్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. గాజువాకకు చెందిన సోముల సుభాష్(సుబ్బు), శ్రీహరిపురానికి చెందిన కుండి కొండబాబు (తొండ), చినగంట్యాడకు చెందిన మేదురి వినయ్‌కుమార్ (విన్నీ)లు బృందంగా ఏర్పడి చోరీకి పాల్పడ్డారని తెలిపారు. ఇందులో సుభాష్, కొండబాబులు మల్కాపురం పీఎస్ పరిధిలో హత్యకేసులో నిందితులు కాగా వినయకుమార్‌పై రౌడీషీట్ ఉందని ఏసీపీ ఫల్గుణరావు తెలిపారు. నిందితులను పట్టుకోవడంతో తెగువ చూపిన క్రైం హెచ్‌సీ మురళీని ఏసీపీ, సీఐలు అభినందించి రివార్డు అందజేశారు.



వివరాలు వెల్లడిస్తున్న క్రైం ఏసీపీ ఫల్గుణరావు, సీఐ పైడపునాయుడు వెనుక వరుసలో తలదించుకున్న నిందితులు

టిప్పరు ఢీకొని మహిళ మృతి

ఒకరికి గాయాలు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: తాటిచెట్లపాలెం జాతీయ రహదారి ప్రాంతంలో సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం జిల్లా ఎల్.కోట మండలం కొట్యాడ గ్రామానికి చెందిన సూది కొండ రామయమ్మ(34) అనే మహిళ సోమవారం ఉదయం నగరంలో చికిత్స పొందుతున్న తన తల్లిని చూడడానికి వచ్చింది. ఆ తర్వాత సమీప బంధువు సూర్యనారాయణతో కలిసి హోండా యాక్టివా వాహనంపై కొట్యాడ గ్రామానికి బయలు దేరింది. జాతీయ రహదారిపై తాటిచెట్లపాలెం సిగ్నల్ పాయింట్ వద్దకు వచ్చేసరికి శ్రీకాకుళం నుంచి విశాఖ పోర్టుకి బ్లాక్ శాండ్ లోడుతో వస్తున్న టిప్పర్ (ఏపీ 31 టి.ఇ.7848) వెనుక నుంచి వచ్చి రామయమ్మ కూర్చున్న ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొంది. ఈ సంఘటనలో వాహనం నడుపుతున్న సూర్యనారాయణ ఒకవైపు, రామయమ్మ మరో వైపు కిందపడిపోగా టిప్పరు చక్రాలు రామయమ్మ మీదుగా దూసుకుపోయాయి. దీంతో అక్కడికక్కడే ఆమె మృతి చెందింది. ఆమె శరీరం టిప్పర్ చక్రాల కింద నలిగిపోయి గుర్తుపట్టలేనంతగా నుజ్జునుజ్జు అయింది. సూర్యనారాయణ ఈ ప్రమాదంలో స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డాడు. రోడ్డంతా మాంసం ముద్దలు, రక్తం నిండిపోవడంతో ప్రయాణికులు భయకంపితులయ్యారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. ట్రాఫిక్ పోలీసులు జోక్యం చేసుకొని వాహనాలను సేవామార్గం వైపు మళ్లించారు. సమాచారం తెలియడంతో కంచరపాలెం సీఐ చంద్రశేఖర్, ఎస్.ఐ. ఉమావెంకటేశ్వరరావు హుటాహుటిన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. స్థానికులను అడిగి ప్రమాదానికి కారణాలు తెలుసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ చంద్రశేఖర్ తెలిపారు. రామయమ్మకు భర్త, ఓ పాప ఉన్నట్లు కంచరపాలెం పోలీసులు తెలిపారు.



తాటిచెట్లపాలెం హైవేలో ప్రమాదం జరిగిన ప్రాంతం

మంగమారిపేటలో కూలిన ఇంటి స్లాబ్

తల్లీకుమార్తెలకు గాయాలు

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: మంగమారిపేట వాడబలిజ కాలనీ(వీబీసీ)లో ఇంటి స్లాబ్ కూలి తల్లీకుమార్తెలు గాయపడ్డారు. బాధితులు, రెవెన్యూ వర్గాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. గరికిన గురయ్య వీబీకాలనీలో 1986లో నిర్మించుకున్న పక్కా ఇంటిలో నివసిస్తున్నారు. గురయ్య, అతని కుమారుడు గురుమూర్తి చేపలవేటకు వెళ్లిపోగా, భార్య నూకాలమ్మ, మనువరాలు మహేశ్వరి లోపలి గదిలో, కోడలు దేవి(24), మరో మనువరాలు యువశ్రీ(7) ప్రధాన పడక గదిలో పడుకున్నారు. సోమవారం వేకువజామున 4గంటల సమయంలో స్లాబ్ పెచ్చులూడుతూ కూలిపోయింది. స్లాబ్ పెచ్చులన్నీ తల్లీకుమార్తెలపై పడిపోవడంతో మంచం విరిగిపోయింది. సామానులన్నీ ధ్వంసమయ్యాయి. శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిద్దరు ఆర్తనాదాలు చేశారు. బంధువులు, ఇరుగుపొరుగు వారు వచ్చి బయటికి తీశారు. దేవి, యువశ్రీల కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం అందుకున్న తహసీల్దారు గంగాధరరావు, ఆర్ఐ వెంకటేశ్, వీఆర్వో బోని అప్పారావు, వీఆర్ఏ పైడిరాజు ఘటనాస్థలికి వచ్చి వివరాలు నమోదు చేసుకున్నారు.




కూలిన ఇంటిస్లాబును పరిశీలిస్తున్న అధికారులు

నగరి గుండెలోన.. జన ఘన మన..

71 ఏళ్లలో ఎన్నో మార్పులు

వివిధ రంగాల్లో విశాఖ వెలుగులు



వృద్ధులు పెరుగుతాయిలా..


2020	22 లక్షలు	4 లక్షలు
2030	29.7 లక్షలు	5.7 లక్షలు
2040	39.6 లక్షలు	8.39 లక్షలు

సూచికలు:
■ జనాభా అంచనా
■ వృద్ధుల అంచనా (మెట్రిక్ టన్నుల్లో)

ఈనాడు, విశాఖపట్నం

రాష్ట్రంలో మరే ప్రాంతానికి లేనింత వృద్ధి విశాఖలో కనిపిస్తోంది. ప్రత్యేకంగా ఒక్క రంగమని కాదు.. అన్ని రంగాల్లోనూ ఉరకలు వేస్తోంది. 70ఏళ్ల స్వతంత్ర భారతంలో చూస్తే.. విశాఖలో ఘణమైన మార్పులే చోటుచేసుకున్నాయి. ఇప్పుడున్న నగరాన్ని చూసినప్పుడు ఒకరకంగా గర్వంగా అనిపిస్తుంది. మరోపక్క ఇంకొంచెం మెరుగవ్వాలని ఆలోచన వస్తుంది. జనం అవసరాలు స్వయంగా తీర్చుకునేందుకే స్వతంత్రం వచ్చింది. మరి విశాఖపరంగా.. ఆ తరహాలో అవసరం తీసుకునే పరిస్థితులు ఉన్నాయా.. అంటే.. ఉప్పొంగే జనం దృష్ట్యా ఇంకా వృద్ధి చెందాలనే సమాధానమే వస్తుంది.

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 1947 నాటికి విశాఖలో జనాభా పట్టుమని లక్ష కూడా లేదు. అపుడో చిన్న గ్రామంలో ఉండేది. మరి ఇపుడో... 70 ఏళ్లలో 20 రెట్ల జనాభా పెరిగింది. నగరం అంతకంతకూ విస్తరిస్తోంది. కొండలు.. గుట్టలనూ దాటుకుంటూ వెళ్తోంది. ఒక్క ఉత్తరాంధ్ర జిల్లాలకే కాదు.. ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌వాసులకూ కీలక కేంద్ర బిందువుగా మారింది. ఏటా వేలాది కుటుంబాలు వలస వచ్చి ఉపాధి కోసం ఇక్కడే స్థిరపడిపోతున్నాయి. వారికి తగ్గట్లు కనీస ప్రమాణాలు కూడా పెరగాలనేది కనీస నియమం. కొన్ని విషయాల్లో విశాఖ దాన్ని అందుకోలేకపోతోంది. స్వాతంత్ర్యం వచ్చి 71 సంవత్సరంలోకి అడుగిడుతున్నాం.. ఈ నేపథ్యంలో వివిధాంశాల్లో మన నగరం ఎక్కడ ఉందో పరిశీలిద్దాం..







623 చ.కి.మీ
విశాఖనగర విస్తీర్ణం

పురపాలిక తీరుతెన్ను..

1858
పురపాలకసంఘంగా..

1979
కార్పొరేషన్‌గా

2005 నవంబరు 20
గ్రేటర్ విశాఖగా

793
మొత్తం మురికివాడలు

6.40 లక్షలు
మురికివాడల్లోని జనాభా

విద్య



★★ అక్షరాస్యత 60 శాతంపైనే ఉంది. విశాఖ తరహాగా ఉన్న ఇతర నగరాలతో పోలిస్తే ఇది తక్కువే. ప్రాథమిక విద్య మరింతగా వృద్ధి చెందాల్సిన అవసరం ఉంది.

★★ నగరంలో 81.8 శాతం ఇళ్లలో అక్షరాస్యులున్నారు. అజ్మీర్ లాంటి నగరాల్లో 88 శాతం నుంచి 90 శాతం ఇళ్లల్లో కనిపిస్తున్నారు.

★★ నగరంలో ప్రస్తుతం ప్రతీ లక్ష మందికి 7-8 ప్రాథమిక పాఠశాలలే ఉన్నాయి. కళాశాలలు 1-2 మాత్రమే ఉన్నాయి.

★★ అక్షర్యాస్యతా శాతం పెంచడానికి పాఠశాలలు, కళాశాలలనూ ఇంకా పెంచాల్సిన అవసరముందని నిపుణులు గుర్తిస్తున్నారు.

వైద్యం - ఆరోగ్యం



★★ మూడు రాష్ట్రాల ప్రజలకు వైద్యఆరోగ్యం కేంద్రం విశాఖ. ఓపీ విభాగానికే రోజుకు 40 వేల నుంచి 50 వేల మంది వస్తున్నారు. ★★ ఈ రంగంలో గతంలోకంటే వేగవంతమైన వృద్ధి కనిపిస్తోంది. అయినా అవసరాలు ఇంకా పెరుగుతూనే ఉన్నాయి.

★★ ప్రస్తుతం ప్రతీ 2 లక్షల జనాభాకు ఒక ఆసుపత్రి కూడా లేదు.

★★ ప్రతీ లక్షమందికి కేవలం 129 పడకలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

★★ మందుల దుకాణాలు మాత్రం ప్రతీ లక్షమందికి 40-41 ఉన్నాయి. ★★ ప్రస్తుతం 20కి పైగా కార్పొరేట్ సహా మొత్తం 600 దాకా ఆసుపత్రులున్నాయి.

★★ క్లినిక్‌లతో కలిపి 5 వేల మంది దాకా వైద్యులు ఉన్నట్లు అంచనా. ★★ భవిష్యత్తులో హెల్త్‌సిటీ, వైద్య ఉత్పత్తుల మెడ్‌టెక్‌పార్క్‌లాంటి కీలకం కానున్నాయి.

★★ ప్రజల్లో జ్వరాలు, పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణపైనా పూర్తి అవగాహన రావాల్సి ఉంది.

జనాభా



★★ నగరం నిండుకుండలా తయారవుతోంది. రాష్ట్ర విభజన తర్వాత జనాభా మరింతగా పెరుగుతోంది. ★★ 2011లో 17 లక్షలుగా ఉన్న జనాభా.. ఇప్పుడు 21-22 లక్షలకు చేరింది. ★★ ఉపాధి అవకాశాలు మెండుగా ఉండటం, స్థిరాస్థి బాగా వృద్ధి చెందడం, ఐటీ, పరిశ్రమలు.. లాంటివన్నీ కారణాలుగా కనిపిస్తున్నాయి.

★★ 2022లోపు 25 లక్షలు దాటిపోవచ్చనే అంచనా.

★★ 2011 జనాభా లెక్కల ప్రకారం నగర జనసాంద్రత ఒక చదరపు కిలోమీటరుకు 3800.

★★ స్త్రీ పురుష నిష్పత్తి 987:1000

★★ జనాభా పెరుగుదలకు తగ్గట్టే.. ఇంటిఅద్దెలు, ఇంటి అమ్మకాల, స్థలాల ధరలులాంటివన్నీ విపరీతంగా పెరిగిపోయాయి. సామాన్యునికి ఇది ఇబ్బందికర పరిస్థితి.

పేదరికం



★★ ఏటా 5 శాతం పేదలు వలస వస్తున్నట్లు అంచనా. ★★ ఇదివరకే స్థిరనివాసం ఏర్పరచుకున్న పేదల్లోనూ ఆర్థికప్రమాణాలు మెరుగుపడటం లేదనేది నివేదికలు చెబుతున్నాయి.

★★ తలసరి ఆదాయంకన్నా తక్కువగా ఉన్నవారు 38 శాతంమంది. ★★ తొలివిడతగా ఎంపికైన 20 ఆకర్షణీ నగరాల్లోని రాంచీలో కేవలం 7.7 శాతం మందే సగటు తలసరి ఆదాయంకన్నా దిగువన ఉన్నారు. ★★ నగరంలోని నిరుపేదల ఆర్థిక స్థితి మెరుగుపరచడానికి ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయాల్సిన అవసరం ఉంది.

మురికివాడలు

★★ హైదరాబాద్, ముంబయి, దిల్లీలాంటి నగరాలతో పోలిస్తే విశాఖలో మురికివాడల్లో ఉండే ఇళ్ల శాతం ఎక్కువగా ఉన్నట్లు సర్వేలు చెబుతున్నాయి.

★★ యూఎస్ ఎయిడ్ గతేడాది నిర్వహించిన దేశవ్యాప్త సర్వేలో.. విశాఖ నగరంలో అత్యధికంగా 44 శాతం కుటుంబాలు మురికివాడల్లో ఉన్నాయి. కనీస వసతుల్లేవు.



★★ ముంబాయిలాంటి నగరంలో 41 శాతం కుటుంబాలు మురికివాడల్లో ఉంటున్నాయి.

వ్యక్తిగత ఇళ్లు



★★ విశాఖలో పేదలకు సొంతింటి కల సాకారమవటం అటూ ఇటూకానట్టుగా ఉంది. తామున్న చోటే ఇళ్లు కట్టించాలని పేదలు కోరుతున్నారు. అన్నిచోట్లా అలా సాధ్యపడదని యంత్రాంగం చెబుతోంది.

★★ ప్రస్తుతం పేదల్లో 94 శాతం కుటుంబాలకు పక్కా ఇళ్లు ఉన్నట్లు అంచనా. మిగిలినవారిలో కొందరికి జేఎన్ఎన్‌యూఆర్ఎం కింద 15,320 ఇళ్లు నిర్మిస్తున్నారు. మరో 1,130 ఇళ్ల నిర్మాణం 2019 డిసెంబరుకు పూర్తవుతాయని చెబుతున్నారు. ★★ 50 వేల మందిని ఎంపిక చేసిన అయిదు ప్రాంతాల్లోకి తరలించే అవకాశం ఉన్నా.. పేదలు అంగీకరించడం లేదు.

మురుగుదొడ్లు: ★★ జీవీఎంసీ లెక్క ప్రకారం 98 శాతం ఇళ్లకు మరుగుదొడ్లున్నాయి.

★★ కేవలం 27 శాతం ఇళ్లకే భూగర్భడ్రైనేజీ కనెక్షన్లు ఉన్నాయి.

★★ 3 శాతం ఇళ్లకు కనీసం ఎలాంటి కాల్వల వ్యవస్థా లేదు.

★★ 2030నాటికి వందశాతం మురుగునీటి వ్యవస్థ అందుబాటులో వస్తుందని అంచనా.

పోలీసులు తక్కువే..




★★ ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం ప్రతీ లక్ష మంది జనాభాకు 222 మంది పోలీసులు ఉండాలి. నగరంలో 150 మంది కూడా లేరు. ★★ స్టేషన్లలో నేరుగా జనాలతో సంబంధం ఉండే పోలీసులు ప్రతీ లక్షకు కేవలం 70 మందే. ★★ ప్రతీ ట్రాఫిక్ సిగ్నల్ వద్దా పోలీసులు ఉండి తీరాలి. కానీ సగటున 3 సిగ్నల్స్‌కు ఒకరు కూడా లేని పరిస్థితి.

నీటి సరఫరా



★★ ఒక పరిశీలన: జోన్-6లో ఒక నిపుణుల బృందం గతేడాది ప్రత్యేక పరిశీలన చేసింది. 14 మురికివాడల్లోని 220 ఇళ్లల్లో తాగునీటి నమూనాలను పరిశోధనశాలకు పంపిస్తే.. 34 శాతం ఇళ్లల్లోని నీరు కలుషితమైనట్లు తేలింది. 14 శాతం గృహాల్లో డయేరియా లక్షణాలు కనిపించాయి. ప్రజలందరికీ స్వచ్ఛమైన నీటినే సరఫరా చేస్తున్నామని యంత్రాంగం చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఆ విధంగా లేవనడానికి ఇదో ఉదాహరణ. ★★ జాతీయస్థాయి నగరాల్లో సగటుతో పోలిస్తే నీటి సరఫరా మెరుగ్గానే ఉంది. జాతీయంగా సగటున 50 శాతం కుటుంబాలకు నీరందిస్తుంటే.. విశాఖలో 92 శాతం కుటుంబాలకు అందుతోంది. రోజుకు ఒక వ్యక్తికి 112 లీటర్లను జీవీఎంసీ ఇస్తోంది. ★★ సరఫరా విషయంలో జాతీయ సగటు రోజుకు 3 గంటలైతే.. ఇక్కడ ఒక ప్రాంతానికి గంట మాత్రమే సరఫరా అవుతోంది. అలహాబాద్‌లాంటి నగరాల్లో రోజుకు 10 గంటలపాటు సరఫరా చేస్తున్నారు. ★★ నీటి సమస్యల్లో 76 శాతం పరిష్కారమవుతున్నట్లు నివేదికలున్నాయి.



కాలుష్యం



★★ కాలుష్యం విషయంలో ఇపుడు మేల్కొనకపోతే భవిష్యత్తులో భారీ మూల్యం తప్పదని పలు నివేదికలు హెచ్చరిస్తున్నాయి.

★★ గ్రీన్‌పీస్ సంస్థ నిర్వహించిన సర్వేలో ఎన్ఏఏక్యూఎస్ ప్రమాణాలతో పోల్చితే 1-1.25 రెట్లు అధిక కాలుష్యం ఉంది. ★★ ప్రమాదకరమైన పీఎం10 రేణువులు గాలిలో ఎక్కువవుతున్నాయి. సాధారణంగా నగరంలో 60 యూనిట్లు ఉండాల్సి ఉండగా 61 యూనిట్లు ఉన్నట్లు తేలింది. ★★ కర్బన ఉద్గారాలను తగ్గించాలన్న ప్రణాళికలు గత నాలుగేళ్లుగా నడుస్తున్నా.. ఇప్పటికీ కొలిక్కి రావడంలేదు. ప్రత్యేక నిధులూ ఇవ్వడంలేదు.

పారిశుద్ధ్యం

★★ నగరం కేంద్రక స్థానంలో పారిశుద్ధ్యం నిర్వహణ భేషుగ్గాఉంది. శివారు ప్రాంతాల్లోనే లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మురుగుకాలువలు, గెడ్డల నిర్వహణ పూర్తిస్థాయిలో సంతృప్తిగా లేదు.

★★ ఈ విషయంలో 70 శాతం మాత్రమే ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. ★★ నగరంలో 91 శాతం ఇళ్ల నుంచి చెత్త సేకరిస్తున్నారు. తడి పొడి చెత్త సేకరణ 2012 నాటికి 13 శాతం ఉండగా.. ఇప్పుడు 30 శాతానికి పెరిగింది. ★★ నగరంలో 70 శాతం ఇళ్లకు మాత్రమే వరదనీటికాలువలు ఉన్నట్లు నివేదికలిచ్చారు. ★★ వర్షాలొచ్చినపుడు 10 శాతం ఇళ్లు ముంపునకు గురవుతున్నాయి.

నల్లనయ్య అల్లరి... వినోదాల వల్లరి...





రాధామాధవుల సరదాలు...



పుష్పాలంకరణలో మెరిసిన పాతగాజువాక వేణుగోపాలస్వామి



ఉక్కునగరంలో ఉట్టి పోటీ







వెన్నదొంగవై ఇల్లిల్లూ తిరిగావు...
బృందావనాన నవ్వులు పూయించావు...
గోపికల హృదయాలలో ప్రేమామృతాన్ని నింపావు...
కాళీయ మర్ధనంతో కేళీవిలాసాన్ని సృష్టించావు...
గోవర్ధన గిరినెత్తి గోకులానికి అండవయ్యావు...
అందుకే ఆబాలగోపాలం...
ఆ బాల గోపాలుని చెంతనే సేదతీరింది...
తరతరానికీ నీ లీలలే పాఠాలయ్యాయి...


అంటూ చిన్ని కృష్ణుణ్ని భక్తజనం ఆర్తితో కొలిచింది. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నగరంలోని వీధులన్నీ కొత్త కళను సంతరించుకున్నాయి. ఇళ్లల్లోని పిల్లాపాపలంతా బాలకృష్ణులుగా.. పాలబుగ్గల గోపికలుగా మారిపోయారు. మురళిపై సుస్వరాలు పలికించారు. ఉట్టిలోని వెన్నను దోచి ఓ పట్టు పట్టారు. ఆటపాటలతో లోగిళ్లను బృందావనాలుగా మార్చేశారు. ఈ సందడంతా కెమెరాల్లో చిక్కి.. చక్కని చిత్రవల్లరిగా ఆవిష్కరిస్తే.



మల్కాపురంలో చిన్ని కృష్ణుల మధ్య ఉట్టి పోటీ



సాగర్‌నగర్ ఇస్కాన్‌లో పూజల్లో పాల్గొన్న కలెక్టర్ కుటుంబం



బోసినవ్వుల వెన్నదొంగ



రుషికేశ్‌లో శ్రీకృష్ణుడికి పూజచేస్తున్న స్వరూపానందేంద్ర సరస్వతి



ఇటు గోవర్ధన గిరి... అటు కాళీయ మర్దనం



సాగర్‌నగర్ ఇస్కాన్ మందిరంలో సాంస్కృతిక ప్రదర్శనలు



రాధమ్మ చేతిలో వెన్నముద్ద

ఆగస్టు 8: రాష్ట్రీయం

తెలుగు రాష్ట్రాల మధ్య బదిలీలకు అనుమతి

♦ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు అంతర్రాష్ట్ర బదిలీలకు అనుమతినిస్తూ, దీనికి సంబంధించిన మార్గదర్శకాలను జారీ చేశాయి. భార్యాభర్తల బదిలీలు, స్థానిక (జిల్లా, జోనల్, బహుళ జోనల్), కేంద్రం ఆమోదం పొందిన రాష్ట్ర స్థాయి కేటగిరీల్లో పరస్పర బదిలీలకు అనుమతి లభించింది. ప్రభుత్వ శాఖలతో పాటు స్థానిక సంస్థల ఉద్యోగులకు కూడా ఇవి వర్తిస్తాయి. తెలుగు రాష్ట్రాల విభజన సందర్భంగా కమలనాథన్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగుల విభజన జరిగింది. 58, 42 శాతం దామాషాలో కేటాయింపులు జరిపారు. వివిధ కారణాలతో చాలామంది ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి బదిలీలను కోరారు. దీనిపై గవర్నర్ నరసింహన్ నేతృత్వంలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం జరిగింది. ఇద్దరు సీఎంలు అంతర్రాష్ట్ర బదిలీలకు ఆమోదం తెలిపారు.

ప్రతిభ

'సంకల్పం నుంచి సిద్ధి వరకు' నినాదం ఎవరిది?

జాతీయం

ఆగస్టు 4

నావిక్‌కు భారత పరమాణు గడియారాలు

♦ సొంత జీపీఎస్ వ్యవస్థ (నావిక్)లో స్వదేశీకరణ దిశగా భారత్ కీలక ముందడుగు వేసింది. నావిక్‌కు భారత పరమాణు గడియారాల ద్వారానే సమయాన్ని అందించేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)కు చెందిన ఇస్ట్రాక్ సెల్, దిల్లీలోని నేషనల్ ఫిజికల్ ల్యాబొరేటరీ (ఎన్‌పీఎల్) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం ఇస్రోకు అత్యంత కచ్చితమైన సమయాన్ని ఎన్‌పీఎల్ అందిస్తుంది. ఇది అందించే భారత ప్రామాణిక సమయానికి (ఐఎస్‌టీ) అనుగుణంగా 'నావిక్' సమన్వయమవుతుంది.

ఆగస్టు 7

అగర్తలాలో ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారం



♦ రూ. 143 కోట్లతో అగర్తలాలో నిర్మించనున్న ఎల్‌పీజీ బాట్లింగ్ కర్మాగారానికి కేంద్ర చమురు శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శంకుస్థాపన చేశారు. ఈశాన్య రాష్ట్రాలకు ఎదురవుతున్న వంట గ్యాస్ కొరతను అధిగమించడానికి చిట్టగాంగ్ నుంచి త్రిపుర వరకు సహజ వాయువు గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. పశ్చిమ్ బంగలోని సిలిగురి నుంచి బంగ్లాదేశ్‌లోని పార్వతీపూర్ వరకు డీజిల్ చేరవేయడానికి గొట్టపు మార్గాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. గృహావసరాల కోసం పేదలు వినియోగించే కిరోసిన్, వంటగ్యాస్ సిలిండర్లపై రాయితీ కొనసాగుతుందని ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు.

ఆగస్టు 8

అయోధ్యకు పరిష్కారం

♦ అయోధ్యలో వివాదాస్పద స్థలానికి సముచిత దూరంలో ముస్లింలు అధికంగా నివసించే ప్రాంతంలో మసీదును నిరభ్యంతరంగా నిర్మించుకోవచ్చంటూ ఉత్తర్ ప్రదేశ్ షియా సెంట్రల్ వక్ఫ్‌బోర్డు సుప్రీంకోర్టుకు తన అభిప్రాయాన్ని సూచనప్రాయంగా తెలిపింది. ఈ వ్యవహారంలో వివిధ హిందూ సంస్థలు చేస్తోన్న డిమాండ్‌కు మద్దతుగా ముందుకొచ్చిన తొలి ముస్లిం సంస్థ యూపీ షియా బోర్డే అవుతుంది. అయితే అదే సమయంలో బాబ్రీ మసీదు స్థలం తమ సొంత ఆస్తి అని, ఈ వివాదానికి సామరస్యపూర్వక పరిష్కారానికి చర్చలు జరిపే హక్కు తమకు మాత్రమే ఉందని కూడా వక్ఫ్‌బోర్డు స్పష్టం చేసింది.

ఆగస్టు 9

క్విట్ ఇండియా ఉద్యమ 75వ వార్షికోత్సవం

♦ క్విట్ ఇండియా దినోత్సవ 75 వ వార్షికోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ 'సంకల్పం నుంచి సిద్ధి వరకు' అనే నినాదాన్ని ఇచ్చారు. పీడిస్తోన్న సమస్యల నుంచి దేశానికి విముక్తి కల్పించి, 2022 నాటికి సరికొత్త భారతావనిని తీర్చిదిద్దడానికి ప్రజలు ప్రతిజ్ఞ తీసుకోవాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రూపొందించిన ఎనిమిది తపాలా బిళ్లలను రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ఎట్‌హోం కార్యక్రమంలో విడుదల చేశారు.

గుజరాత్ రాజ్యసభ ఎన్నికలు

♦ గుజరాత్ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. భాజపా నుంచి బరిలో దిగిన జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ సునాయాసంగా గెలుపొందగా, మూడో అభ్యర్థి బల్వంత్ సింగ్ రాజ్‌పుత్ మాత్రం ఓటమి పాలయ్యారు. సోనియా గాంధీ రాజకీయ కార్యదర్శి అహ్మద్ పటేల్ వెంట్రుకవాసిలో ఓటమిని తప్పించుకుని విజయం సాధించారు. గెలవడానికి అవసరమైన 44 ఓట్లను దక్కించుకున్న పటేల్ అయిదోసారి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

ఆగస్టు 10

హమీద్ అన్సారీ పదవీ విరమణ

♦ రెండు విడతల్లో పదేళ్లపాటు రాజ్యసభ ఛైర్మన్, ఉపరాష్ట్రపతి హోదాల్లో సేవలందించిన మహ్మద్ హమీద్ అన్సారీ పదవీ కాలం పూర్తయ్యింది. ఈ నేపథ్యంలో ఆయనకు రాజ్యసభ ఘనంగా వీడ్కోలు పలికింది.

పెరగనున్న కేంద్ర ప్రభుత్వ వ్యయం

♦ కేంద్ర ప్రభుత్వ వ్యయం 2019-20 ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 26 లక్షల కోట్లకు చేరే అవకాశం ఉందని పార్లమెంటుకు సమర్పించిన ఆర్థికశాఖ అధికార పత్రం వెల్లడించింది. మూలధన వ్యయం 25% పెరిగి, ఆ ఆర్థిక సంవత్సరం నాటికి రూ. 3.9 లక్షల కోట్లకు చేరుతుందని, ఒక్క రక్షణ రంగ వ్యయమే 22% పెరుగుతుందని ఈ నివేదిక పేర్కొంది. రెవెన్యూ వ్యయంతో కలిపి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖర్చు రూ. 21.46 లక్షల కోట్లుగా, వచ్చే ఏడాది రూ. 23.4 లక్షల కోట్లుగా ఉంటుందని తెలిపింది.

ఆగస్టు 11

వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం

♦ దేశ 15 వ ఉపరాష్ట్రపతిగా (వ్యక్తుల పరంగా 13) తెలుగుబిడ్డ ముప్పవరపు వెంకయ్య నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్ హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. వెంకయ్య భగవంతుడి పేరిట ప్రమాణం చేశారు.

♦ ఉపరాష్ట్రపతిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం రాజ్యసభ అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంకయ్య నాయుడు రాజ్యసభ కార్యకలాపాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులనుద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు.

అంతర్జాతీయం

ఆగస్టు 6

ఉత్తర కొరియాపై ఆంక్షలు

♦ ఉత్తర కొరియాపై కఠిన ఆంక్షలను విధిస్తూ అమెరికా రూపొందించిన ఒక తీర్మానానికి ఐరాస భద్రతా మండలి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. దీనివల్ల ఉత్తర కొరియాకు ఏటా 100 కోట్ల డాలర్ల మేర ఆదాయాన్నిచ్చే ఎగుమతులపై నిషేధం అమలవుతుంది. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక ఉత్తర కొరియాకు వ్యతిరేకంగా చేపట్టిన మొదటి చర్య ఇదే. దీనికి ఉత్తర కొరియా మిత్రపక్షం చైనా కూడా మద్దతు తెలపడం విశేషం.

ఆగస్టు 7

♦ వివాదాస్పద దక్షిణ చైనా సముద్రంలో చైనా కృత్రిమ దీవులను ఏర్పాటు చేయడం, వాటిపై నిర్మాణాలు చేపట్టడం, సైనికీకరణను అమెరికా, జపాన్, ఆస్ట్రేలియా ఖండించాయి. మనీలాలో జరిగిన ఆసియాన్ విదేశాంగ మంత్రుల సదస్సు సందర్భంగా కొన్ని ఆసియాన్ దేశాలు దక్షిణ చైనా సముద్ర వివాదం విషయంలో చర్చలపై చైనా విధి విధానాలకు అంగీకారం తెలిపాయి. ఇలా చైనా పట్ల ఆసియాన్ వైఖరి మెత్తబడిన తరుణంలో ఈ మూడు దేశాలు ఈ మేరకు సంయుక్త ప్రకటన విడుదల చేశాయి.

ఆగస్టు 9


వీసా రహిత ప్రవేశాన్ని ప్రకటించిన ఖతార్

♦ భారత్‌తో సహా 80 దేశాల ప్రజలకు వీసా రహిత ప్రవేశానికి అనుమతి ఇస్తున్నట్లు ఖతార్ ప్రకటించింది. ఈ 80 దేశాల ప్రజలు ఖతార్ చేరుకున్న వెంటనే అక్కడికక్కడే పర్యటక వీసాలను మంజూరు చేస్తారు.

వార్తల్లో వ్యక్తులు

ఆగస్టు 5

నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్‌గా రాజీవ్ కుమార్



♦ నీతి ఆయోగ్ తదుపరి వైస్ ఛైర్మన్‌గా డాక్టర్ రాజీవ్ కుమార్‌ను నియమిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఆక్స్‌ఫర్డ్‌లో ఆర్థిక శాస్త్రంలో డీఫిల్, లఖ్‌నవూ విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ చేసిన రాజీవ్ కేంద్ర విధానాల పరిశోధన సంస్థలో సీనియర్ ఫెలోగా ఉన్నారు. గతంలో ఫిక్కీకి సెక్రటరీ జనరల్‌గా, భారతీయ అంతర్జాతీయ ఆర్థిక సంబంధాల పరిశోధన మండలికి చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేశారు.

ఆగస్టు 8

ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా



♦ సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జేఎస్ ఖేహర్ ఈనెల 27 న పదవీ విరమణ చేస్తోన్న నేపథ్యంలో ఈ నియామకం జరిగింది. దీపక్ 1977 లో న్యాయవాదిగా నమోదు చేసుకున్నారు. 1996 లో ఒడిశా హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 1997 లో మధ్యప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. 2009 లో పట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా, 2010 లో దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2011 లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు.

రాష్ట్రీయం - తెలంగాణ

ఆగస్టు 8

వయోపరిమితికి మరో రెండేళ్లు..

♦ పబ్లిక్ సర్వీస్ కమిషన్, ఇతర నియామక సంస్థల ద్వారా భర్తీ అయ్యే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల గరిష్ఠ వయో పరిమితి పెంపుదలను మరో రెండేళ్లు అమలు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. సాధారణ నియామకాలకు మాత్రమే పెంపుదల వర్తిస్తుందని, పోలీసు, అబ్కారీ, అటవీ, అగ్నిమాపక, జైళ్ల శాఖల్లాంటి యూనిఫాం సర్వీసులకు వర్తించదని పేర్కొంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత నిరుద్యోగుల వినతి మేరకు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 34 ఏళ్ల గరిష్ఠ వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచుతూ 2017 జులై 27 న ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ గడువు 2017 జులై 26 తో ముగిసిపోయింది. తాజాగా దీన్ని మరో రెండేళ్లపాటు అంటే 2019 జులై 26 వరకూ అమలు చేసేందుకు ఆదేశాలిచ్చింది.

ఆగస్టు 10

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి శంకుస్థాపన

♦ ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి సంబంధించిన వరద కాలువ వద్ద ఏర్పాటు చేసిన పైలాన్‌ను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. అనంతరం పోచంపాడు వద్ద గోదావరి ఒడ్డున ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. మేడిగడ్డ నుంచి తరలించే జలాలతో 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ప్రకటించారు. ప్రధాన గోదావరిలో ఎగువ రాష్ట్రమైన మహారాష్ట్ర నుంచి చుక్కనీరు రాకపోయినా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, కాలువలు నిత్యం జలకళతో ఉట్టిపడేలా రూ. 2 వేల కోట్లతో ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

రాష్ట్రీయం - ఆంధ్రప్రదేశ్

♦ విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీకి (ఐఐపీఈ) జాతీయ ప్రాధాన్యత హోదా కల్పిస్తూ లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందింది. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని 13 వ షెడ్యూల్‌లో పేర్కొన్న హామీ ప్రకారం కేంద్ర ప్రభుత్వం గతేడాది విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఐఐపీఈని ప్రారంభించింది. మిగతా జాతీయ విద్యా సంస్థల్లాగే డిగ్రీలు ప్రదానం చేసే స్వయం ప్రతిపత్తి కల్పించడానికి ఈ బిల్లును ఉద్దేశించారు.

ఆగస్టు 6

చిత్తూరు జిల్లాలో ఈ – క్లస్టర్

♦ చిత్తూరు జిల్లాలో 501 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తున్న ఎలక్ట్రానిక్ ఉపకరణాల తయారీ క్లస్టర్ (ఈ-క్లస్టర్)కు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ తుది అనుమతులు జారీచేసింది.

ఆగస్టు 8

విజయవాడలో విద్యుత్‌సౌధ ప్రారంభం

♦ విజయవాడలోని గుణదలలో నిర్మించిన విద్యుత్ సౌధ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (ఏపీఎస్ఎల్‌డీసీ)ను సీఎం చంద్రబాబుతో కలిసి గవర్నర్ నరసింహన్ ప్రారంభించారు. సంతోషానికి చిహ్నంగా ఈ భవనాలకు 'సమృద్ధి' అనే పేరు పెట్టాలని గవర్నర్ సూచించారు.

ఆగస్టు 9

ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

♦ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అరకులో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్ పాల్గొన్నారు. రాష్ట్రంలో 34 తెగల్లో 27.39 లక్షల మంది గిరిజనులు ఉన్నారు. వీరి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రూ. 3,520 కోట్లు కేటాయించినట్లు సీఎం తెలిపారు.



రచయిత
- సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

అమ్మ మాట.. సేవా బాట

- ✦ అభాగ్యులకు చేయూత
- ✦ విస్తృతంగా సమాజహిత కార్యక్రమాలు
- ✦ ఆదర్శబాటలో సాయిహెల్పింగ్ హ్యాండ్స్ యువత



నగరంలో అభాగ్యులకు ఆహారపొట్లాలు అందజేస్తున్న ట్రస్ట్ సభ్యులు

పెందుర్తి, న్యూస్‌టుడే

అమ్మ చెప్పిన మాట.. అతనికి బాల్యంలో వేదవాక్కుగా మారింది. నాడు అతనిలో అంకురించిన ఆలోచనకు కార్యరూపం ఇచ్చేందుకు సంవత్సరాల కాలం వేచి ఉండాల్సి వచ్చింది. అయినా మొక్కవోని దీక్షతో సేవా మార్గాన్ని సుగమం చేసుకోవడానికి సమయం కోసం వేచి చూశాడు ఆ యువకుడు. తన కాళ్లపై తాను నిలబడి... తన సంపాదనతోనే చిన్నపాటి సేవా కార్యక్రమాలతో తన ఆలోచనకు రూపం ఇచ్చాడు. అనతి కాలంలోనే మరికొందరు ఆసక్తి కలిగిన యువత అతనితో చేతులు కలిపారు. మేము సైతం అంటూ సేవకు సన్నద్ధమయ్యారు. పెందుర్తి ప్రాంతానికి చెందిన దాడి శ్రీను నెలకొల్పిన సాయి హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ ఏడాది కన్నా తక్కువ సమయంలోనే తమ సేవా కార్యక్రమాలతో అందరి మన్ననలు పొందుతోంది.



పెందుర్తి వృద్ధాశ్రమంలో సేవలు అందిస్తున్న సభ్యులు

స్వల్ప కాలంలోనే విస్తృత సేవలు

★ సేవా సంస్థను స్థాపించిన స్వల్పకాలంలోనే పలు కార్యక్రమాలతో ముందుకెళ్తున్నారు. చింతలగ్రహారంలో నేత్ర వైద్య శిబిరం నిర్వహించి 450 మందికి ఉచితంగా నేత్ర పరీక్షలు నిర్వహించారు. వీరిలో 20 మందికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయించారు. పెందుర్తిలో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరంలో 120 మందికి పరీక్షలు నిర్వహించి పది మందికి శస్త్ర చికిత్సలు, మరో పది మందికి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు.

★ గొరపల్లిలో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరంలో 13 మందికి శస్త్ర చికిత్సలు చేయించారు.

★ పెందుర్తిలోని లయోలా వృద్ధాశ్రమంలో నేత్ర వైద్య శిబిరం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతినెలా వృద్ధాశ్రమంలో పరిశుభ్రత పనులు చేపడుతున్నారు.

★ చింతలగ్రహారంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 50 యూనిట్ల రక్తాన్ని సేకరించి రక్తనిధి కేంద్రాలకు ఇచ్చారు.

★ నగరంలో ఆహారం లేకుండా రహదారులపై సంచరిస్తున్న సుమారు 300 అభాగ్యులకు ప్రతి నెలా ఆహారం అందజేస్తున్నారు.

★ సింహగిరి ప్రదక్షిణ ఉత్సవం సందర్భంగా 150 కిలోల పులిహోరను తయారు చేయించి భక్తులకు పంపిణీ చేశారు.

★ సామాజిక బాధ్యతలో భాగంగా ఆహార వృథాపై పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు సదస్సులు నిర్వహిస్తున్నారు.

★ పుట్టిన రోజులు, వివిధ దినోత్సవాల సమయంలో వృద్ధాశ్రమాలు, అనాథాశ్రమాలు, అంధుల పాఠశాలల్లో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.

★ పెందుర్తి కూడలి వద్ద బీఆర్టీఎస్ రహదారి పక్కనే దయార్ద్ర గోడను ఏర్పాటు చేశారు. ఎవరైనా తమకు అవసరం లేని వస్తువులను ఈ గోడ వద్ద వదిలేయవచ్చు. అక్కడ తమకు అవసరమైన వస్తువులు ఏవైనా ఉంటే తీసుకుని వెళ్లవచ్చు. ఈ ఆలోచన పలువురి అభాగ్యులకు ఉపయోకరంగా మారింది.

అమ్మ మాట మనస్సులోనే..



నా చిన్నప్పుడు.. మా అమ్మ మానవ సేవే మాధవ సేవ అనే మాటను తరచు చెప్పేది. అదే మనసులో ముద్రించుకుపోయింది. బాల్యంలో ఎదుటి వారి కష్టాలను చూసినా, అనాథలు, అభాగ్యులను చూసినా మనసు చలించేవాడ్ని. వారికి ఏదో ఒకటి చేయాలని అనిపించేది. కాని నాకు ఎలాంటి ఆదాయ వనరు లేకపోవడంతో ఏమీ చేయలేకపోయేవాడిని. పెందుర్తి కూడలి వద్ద ఔషధాల దుకాణం తెరిచి నా కంటూ ఒక ఆదాయ వనరును ఏర్పాటు చేసుకున్నా. తొలినాళ్లలో దుకాణానికి వచ్చే పేదలు, అభాగ్యులకు ఉచితంగా మందులు అందచేసేవాడ్ని. అనంతరం 2017లో సాయి హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్ట్ పేరిట స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశా. అప్పటి నుంచి పలువురు స్నేహితులతో కలిసి సేవా కార్యక్రమాలను విస్తృతం చేశా. ఫేస్‌బుక్ పేజీలో మా సేవా కార్యక్రమాలను చూసి పలువురు మా బృందంలో చేరుతున్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు అమలులోకి తెచ్చి పేదలు, అభాగ్యులను ఆదుకుంటాం.

– దాడి శ్రీను, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు.

సేవపై మక్కువతో...



మాది గుల్లేపల్లి గ్రామం. ఎంఎస్సీ గణితం చదువుతున్నా. నాకు సేవా కార్యక్రమాలంటే ఎంతో ఆసక్తి. సాయి హెల్పింగ్ హ్యాండ్స్ బృందం చేస్తున్న సేవల గురించి తెలుసుకున్నా. నేను కూడా సభ్యురాలిగా చేరా. అభాగ్యులకు సాయం చేయడానికి మావంతుగా చిరు ప్రయత్నం చేస్తున్నాం. మరింత మంది మా ప్రయత్నానికి తోడ్పాటు అందిస్తే సేవా కార్యక్రమాల్ని విస్తృత పరుస్తాం.

– గుల్లిపల్లి సునీత, ట్రస్ట్ సభ్యురాలు.

ఫేస్‌బుక్‌లో చూసి...



నాది మాడుగుల మండలం వీరనారాయణం గ్రామం. పెందుర్తిలో ఉంటూ నగరంలోని ఒక ప్రయివేటు సంస్థలో పనిచేస్తున్నా. ఒకరోజు ఫేస్‌బుక్‌లో సాయి హెల్పింగ్ హ్యాండ్స్ పేజీని చూశా. వారి కార్యక్రమాలు నచ్చాయి. నాకు కూడా చాలా కాలం నుంచి సేవా కార్యక్రమాలపై ఆసక్తి ఉంది. సరైన వేదిక లేక ఏమీ చేయలేకపోయేవాడిని. ట్రస్ట్‌లో చేరిన తర్వాత పది మందికి సేవ చేసే అవకాశం చిక్కింది.

– సిరిమల్ల గణేశ్, ట్రస్ట్ సభ్యుడు.

భారీ జపయజ్ఞ మండప నిర్మాణం

హరేకృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో నేడు కృష్ణాష్టమి వేడుకలు

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : ప్రతీ ఒక్కరూ హరేకృష్ణ మహామంత్రాన్ని 108 సార్లు జపించే విధంగా హరేకృష్ణ మూవ్‌మెంట్ భారీ జపయజ్ఞ మండపాన్ని నిర్మించింది. ఎంవీపీకాలనీ ఆళ్వార్‌దాస్ మైదానంలో ఈనెల 15న(మంగళవారం) నిర్వహిస్తున్న కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఉదయం 6.30 గంటల నుంచే అభిషేకం వైభవంగా జరపనున్నారు. సుమారు లక్ష మంది భక్తులు పాల్గొనే అవకాశం ఉన్నందున వారందరికి ప్రసాదాన్ని ఉచితంగా అందించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు నిష్కించిన భక్తదాస తెలిపారు. భక్తులందరికి దర్శనం ఉచితంగా కల్పిస్తున్నామని తెలిపారు. భక్తులంతా పాల్గొని బలరామకృష్ణులను దర్శించుకోవాలని కోరారు.



సిద్ధం చేసిన జపయజ్ఞ మండపం

గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తా: టి.సుబ్బరామిరెడ్డి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తామని ఎంపీ సుబ్బరామిరెడ్డి అన్నారు. టి.ఎస్.ఆర్ బంగ్లాలో సోమవారం సర్పంచులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే గ్రామాల్లో సోలర్ విద్యుత్తు, పాఠశాలలకు బెంచీలు, ఎల్.ఇ.డి బల్బులు ఏర్పాటు చేశామన్నారు. ఇంకా అవసరమైనవాటి గురించి అడిగి తెలుసుకున్నారు. వరదారెడ్డి, సర్పంచులు పాల్గొన్నారు.

కమిషనరేట్ పరిధిలో ఇద్దరికి ఐపీఎం పతకాలు

పూర్ణామార్కెట్, న్యూస్‌టుడే: ఉత్తమ సేవలందించే పోలీసు సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం ఇచ్చే భారత పోలీసు పతకాలు (ఇండియన్ పోలీసు మెడల్) ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్‌కు 12 వరించగా అందులో నగర పోలీసు కమిషనరేట్ పరిధిలో పనిచేస్తోన్న ఇద్దరు పోలీసు సిబ్బంది ఎంపికయ్యారు. నగరంలో ఈస్ట్ ఏసీపీగా విధులు నిర్వహిస్తోన్న అన్నెపు నరసింహమూర్తి, నాలుగో పట్టణ పోలీసు స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తోన్న యేడురి శంకర్‌రెడ్డికి 2017 ఏడాదికి గాను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఐపీఎంలు ఇస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం నుంచి సోమవారం మధ్యాహ్నం ఉత్తర్వులు జారీ చేశారు.

అన్నెపు నరసింహమూర్తి: శ్రీకాకుళం జిల్లా, సంతకవిటి మండలం, కావలి గ్రామానికి చెందిన ఈయన 1991లో ఎస్సైగా పోలీసు విభాగంలో చేరారు. 1992లో భీమిలి, 1997లో రెండో పట్టణం, 2000లో గాజువాకల్లోని శాంతిభద్రతల విభాగాల్లో విధులు నిర్వహించారు.



తర్వాత రెండో పట్టణ ట్రాఫిక్ ఎస్సైగా బదిలీ అయ్యారు. 2004లో సీఐగా పదోన్నతితో పాటు విజయనగరం పోలీసు శిక్షణ కళాశాలకు వెళ్లారు. మళ్లీ నగరానికి చేరుకున్న ఆయన 2006లో మూడోపట్టణ పోలీసు స్టేషన్‌లో శాంతిభద్రతల విభాగంలో పనిచేసి అక్కడి నుంచి స్పెషల్‌బ్రాంచ్‌కు వచ్చారు. 2009లో బదిలీపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కి వెళ్లి, 2014లో పదోన్నతి పొందారు. 2015లో ఏసీపీగా సీసీఆర్‌బీలో బాధ్యతలు స్వీకరించారు. తర్వాత 2016 ఏప్రిల్ 27న నగరంలోని ఈస్టు విభాగంలో ఏసీపీగా బాధ్యతలు స్వీకరించారు.

పురస్కారాలు: 150కి పైగా నగదు రివార్డులు, 2010లో రాష్ట్ర ప్రభుత్వ సేవా పతకం పొందారు.



యేడూరి శంకర్‌రెడ్డి: ఈయన కూడా శ్రీకాకుళం జిల్లా, సంతబొమ్మాళి మండలం, యరకన్నపేటకు చెందినవారు. 1980లో విశాఖ ఏఆర్ కానిస్టేబుల్‌గా చేరి, 2004 వరకూ నగర స్పెషల్ బ్రాంచ్‌లో అటాచ్‌మెంట్ మీద పనిచేశారు. ఆ తర్వాత సివిల్ విభాగానికి మారి 2005లో మూడోపట్టణ పోలీసు స్టేషన్, కంచరపాలెంలలో పనిచేశారు. 2012లో హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి పొంది నాలుగో పట్టణ శాంతిభద్రతల విభాగానికి బదిలీ అయ్యారు.

పురస్కారాలు: 55కి పైగా నగదు రివార్డులు అందుకున్నారు.

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

Directions (Q.31 - 35): Below is given a passage followed by several possible inferences which can be drawn from the facts stated in the passage. You have to examine each inference separately in the context of the passage and decide upon its degree of truth or falsity. Mark answer

1) If the inference is "definitely true" i.e. it properly follows from the statement of facts given.
2) If the inference is "probably true" though not "definitely true" in the light of the facts given.
3) If the data are inadequate i.e. from the facts given you cannot say whether the inference is likely to be true or false.
4) If the inference is "probably false" though not "definitely false" in the light of the facts given.
5) If the inference is "definitely false" i.e. it cannot possibly be drawn from the facts

Note: Each of the five questions has only one distinct answer i.e. no two questions can have the same answer. If you get same answer for more than one question, consider both again and decide which one of the two would more definitely be that answer and same way review other also.

The first time I saw The Wizard of Oz, the story bewitched me the second time I saw The Wizard of Oz, the special effects amazed me. The third time I saw The Wizard of Oz, the photography dazzled me. Have you ever seen a movie twice, three times? You notice subtleties and hear sounds you completely missed the first time around. It's the same on the phone. Be-cause your business conversations are more consequential than movies, you should listen to them two, may be three times. Often we have no clear idea of what really happened in our phone conversation until we hear it again. You'll find shadings more significant than the colour of Toto's collar - and more scarecrows than you imagined who 'haven't got a brain!' How do you listen to your important business conversations again? Simply legally and ethically tape record them. I call the technique of recording and analyzing your business conversations for subtleties Instant Replay.

31. The movie The Wizard of Oz' will help improve business conversation.

32. For most, if they watch a movie more than once, different aspects in different order, like special effects, photography, story, music etc. would impress in a better way.

33. The tips are given for understanding business conversation.

34. The advice is being given to the sales team.

35. The author watches most movies more than twice.

Directions (Q.36 - 40): In each of the questions/ set of questions below are given two statements followed by two conclusions numbered I and II. You have to assume everything in the statements to be true even if they seem to be at variance from commonly known facts and then decide which of the two given conclusions logically follows from the information given in the statement. Give answer

1) If only conclusion I follows.
2) If only conclusion II follows.
3) If either conclusion I or conclusion II follows.
4) If neither conclusion I nor conclusion II follows.
5) If both conclusions I and II follow.

36. Statements: Some pins are clips.
Some clips are pens.
Conclusions: I. Some pins are pens.
II. No pin is a pen.

(Q.37-39):
Statements: All D's are A's.
All A's are C's.

37. Conclusions: I. Some C's are D's.
II. Some A's are D's.

38. Conclusions: I. All D's are C's.
II. Some D's are not A's.

39. Conclusions: I. All A's are D's.
II. All C's are A's.

40. Statements: All doors are windows.
Some windows are clips.
Conclusions: I. Some clips are doors.
II. Some windows are doors.

Quantitative Aptitude

41. 8 men can complete a piece of work in 20 days. 8 women can complete the same work in 32 days. In how many days will 5 men and 8 women together complete the same work?
1) 16 days 2) 12 days 3) 14 days
4) 10 days 5) None of these

42. The area of a square is 1024 sq. cm. What is the respective ratio between the length and the breadth of a rectangle whose length is twice the side of the square and breadth is 12 cm. less than the side of the square?
1) 5 : 18 2) 16 : 7 3) 14 : 5
4) 32 : 5 5) None of these


43. The sum of five consecutive even numbers of set-A is 220. What is the sum of a different set of five consecutive numbers whose second lowest number is 37 less than **double** of the lowest number of set -A?
1) 223 2) 225 3) 235
4) 243 5) None of these

44. The bus fare for one person is Rs. 420 from Agra to Aligarh and train fare between the same places for one person is equal to threefourth the bus fare for two persons between the same places. What is the total fare paid by 2 persons travelling by bus and 4 persons travelling by train between the two places?
1) Rs. 3,360 2) Rs. 3,460 3) Rs. 3,440
4) Rs. 3,406 5) None of these

45. The respective ratio between the speeds of a car, a jeep and tractor is 3 : 5 : 2. The speed of the jeep is 250 percent of the speed of the tractor which covers 360 km in 12 hours. What is the average speed of car and jeep together?
1) 60 km/hr. 2) 75 km/hr. 3) 40 km/hr.
4) Cannot be determined
5) None of these

Directions (Q.46 - 50): Study the following bar-graph carefully and answer the following questions.

Earnings (in rupees) of three different persons on four different days



46. What is Gita's average earnings over all the days together?
1) Rs.285 2) Rs.290 3) Rs.320
4) Rs.310 5) Rs.315

47. What is the total amount earned by Rahul and Naveen together on Tuesday and Thursday together?
1) Rs.1,040 2) Rs.1,020 3) Rs.980
4) Rs.940 5) Rs.860

48. Gita donated her earnings of Wednesday to Naveen. What was Naveen's total earnings on Wednesday after Gita's donation?
1) Rs.520 2) Rs.550 3) Rs.540
4) Rs.560 5) Rs.620

49. What is the difference between Rahul's earnings on Monday and Gita's earnings on Tuesday?
1) Rs.40 2) Rs.20 3) Rs.50
4) Rs.30 5) Rs.10

50. What is the respective ratio between Naveen's earnings on Monday, Wednesday and Thursday?
1) 7 : 3 : 5 2) 8 : 6 : 5 3) 8 : 7 : 4
4) 9 : 5 : 4 5) 9 : 3 : 4

Directions (Q.51 - 55): Study the following table carefully to answer the questions that follow:

Monthly Rent (in Rs. thousands) at five different places in six different years

	Place				
Years	Churchgate	Dadar	Kandivali	Borivali	Virar
2005	5.3	3.8	1.5	2.7	1.1
2006	12.5	8.3	3.4	4.8	2.1
2007	16.7	11.7	5.5	6.6	1.8
2008	20.9	13.6	9.8	12.7	3.6
2009	25.8	14.5	11.5	14.1	5.5
2010	30.3	20.9	15.6	15.9	7.8

51. In which place the monthly rent did not increase consistently from year 2005 to 2010?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

52. In which year at Churchgate, the monthly rent increased more than 100 percent from the previous year?
1) 2006 2) 2007 3) 2008
4) 2009 5) 2010

53. What was the difference between the monthly rent at Dadar in the year 2009 and Borivali in the year 2007?
1) Rs.7,600 2) Rs.7,900 3) Rs.8,100



4) Rs.8,600 5) None of these

54. Monthly rent at Kandivali in the year 2008 was approximately what percent of the total monthly rent at Virar over all the years together?
1) 30 2) 33 3) 38 4) 42 5) 45

55. Which city was most expensive in terms of rent?
1) Churchgate 2) Dadar 3) Kandivali
4) Borivali 5) Virar

Directions (Q.56 - 60): In the following questions two equations numbered I and II are given. You have to solve both the equations and - Give answer

1) If $x > y$ 2) If $x \geq y$
3) If $x < y$ 4) If $x \leq y$
5) If $x = y$ or the relationship cannot be established

56. I. $5x^2 - 18x + 9 = 0$
II. $20y^2 - 13y + 2 = 0$.

57. I. $x^3 - 878 = 453$
II. $y^2 - 82 = 39$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$ II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$

59. I. $9x - 15.45 = 54.55 + 4x$
II. $\sqrt{y + 155} - \sqrt{36} = \sqrt{49}$

60. I. $x^2 + 11x + 30 = 0$ II. $y^2 + 7y + 12 = 0$

Directions (Q.61 - 65): What will come in place of the question mark (?) in the following number series?

61. 7 20 46 98 202 (?)
1) 420 2) 410 3) 310
4) 320 5) None of these

62. 210 209 213 186 202 (?)
1) 138 2) 77 3) 177
4) 327 5) None of these

63. 27 38 71 126 203 (?)
1) 212 2) 202 3) 301
4) 312 5) None of these

64. 435 354 282 219 165 (?)
1) 103 2) 112 3) 120
4) 130 5) None of these

65. 4 200 369 513 634 (?)
1) 788 2) 715 3) 734
4) 755 5) None of these

Key

31-5	38-1	45-1	52-1	59-5
32-4	39-4	46-2	53-2	60-3
33-1	40-2	47-4	54-5	61-2
34-2	41-1	48-3	55-1	62-2
35-3	42-5	49-1	56-1	63-5
36-3	43-5	50-5	57-2	64-3
37-5	44-1	51-5	58-5	65-3.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

కళలతో మానసిక వికాసం



కళాకారుల పంజాబీ నృత్యం



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభిస్తున్న నాగార్జున విశ్వవిద్యాలయం విశ్రాంత వీసీ బాలమోహన్‌దాస్

ఉక్కునగరం, న్యూస్‌టుడే: కళలు మన ప్రాచీన సంప్రదాయంలో భాగమని, మానసిక వికాసాన్ని కలిగించేవే అసలైన కళలు అని ఉక్కు డైరెక్టర్(పర్సనల్) కిశోర్ చంద్ర దాస్ అన్నారు. స్వతంత్ర భారతానికి 70 ఏళ్లు నిండిన సందర్భంగా భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం(ఇస్కఫ్) ఉక్కునగరంలో రెండు రోజుల పాటు నిర్వహించిన ఐదో అంతర్రాష్ట్ర సాంస్కృతిక ఉత్సవాల ముగింపు సందర్భంగా సోమవారం పలు రాష్ట్రాలకు చెందిన కళాకారులు తమ నృత్య ప్రదర్శనలతో అలరించారు. రెండు రోజులుగా 16 రాష్ట్రాలకు చెందిన కళాకారులు తమ నృత్యాలతో ఆహుతులను మైమరపించారు. కార్యక్రమాల అనంతరం కళాకారులకు జ్ఞాపికలతో పాటు ధ్రువపత్రాలు అందజేశారు. నాగార్జున విశ్వవిద్యాలయం విశ్రాంత వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.బాలమోహన్‌దాసు, సీపీఐ మాజీ ఎంపీ అజీజ్‌పాషా, మాజీ ఎమ్మెల్యే కె.సుబ్బరాజు, టి.ఎస్. సుకుమారన్, ఎ.జె.స్టాలిన్, కార్మిక నాయకులు మంత్రి రాజశేఖర్, విస్కఫ్ ఉక్కునగరం శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు.



బిహార్ రాష్ట్ర నృత్యాన్ని ప్రదర్శిస్తున్న కళాకారులు



కేరళ సంప్రదాయ నృత్యం

యువకుడి మృతిపై బంధువుల ఆందోళన

- బాధితులను చెల్లాచెదురు చేసిన పోలీసులు
- రూ. 2.70 లక్షల పరిహారం ఇవ్వడానికి అంగీకరించిన గుత్తేదారుడు



నిరసన చేస్తున్న వ్యక్తిని స్టేషన్‌కి తరలిస్తున్న పోలీసులు

పూర్ణామార్కెట్, న్యూస్‌టుడే: కూలి పనిలోకి వెళ్లిన వ్యక్తి విగతజీవిగా రావడంతో కుటుంబ సభ్యులు సంబంధిత సంస్థపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మధ్యాహ్నం వన్‌టౌన్ పోలీసుస్టేషన్ పక్కనే ఉన్న ఒడిశా స్టీవ్‌డోర్స్ లిమిటెడ్ కార్యాలయం వద్ద మృతదేహంతో పాటు పెద్దఎత్తున నిరసనలు వ్యక్తంచేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు వారిని చెల్లాచెదురు చేసి ఇరువర్గాల మధ్య ఓ ఒప్పందాన్ని కుదిర్చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కంచరపాలెం ప్రాంతంలో నివసిస్తోన్న చల్లగారి ఎలీషా(36) విశాఖ పోర్టులో ఓ గుత్తేదారుడి వద్ద లారీ డ్రైవర్‌కు సహాయకుడిగా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి పనికెళ్లిన వ్యక్తి అర్ధరాత్రి సుమారు 12.30 గంటల సమయంలో మూర్ఛ వచ్చి పోర్టు నార్త్‌గేట్ వద్ద పడిపోయాడు. దీంతో స్థానికంగా ఉన్న తోటి ఉద్యోగులు, గుత్తేదారు సిబ్బంది సమీపంలో ఉన్న ఓ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ పరిస్థితి విషమించడంతో కేజీహెచ్‌కి తరలించే లోపే గుండెనొప్పితో ప్రాణాలు విడిచినట్టు పెద్దాసుపత్రి వైద్యులు నిర్ధరించారు. దీంతో సంబంధిత సిబ్బంది ఎలీషా ఇంటికి వెళ్లి మృతదేహాన్ని అప్పగించడంతో భార్య, మృతుడి బంధువులు అయోమయంలో పడిపోయారు. రాత్రి పనికి వెళ్లిన వ్యక్తిని ప్రాణాలు లేకుండా తీసుకొచ్చారని తీవ్ర వాగ్వాదానికి దిగారు. దీంతో మృతదేహాన్ని ఓ ప్రైవేటు ఆసుపత్రి అంబులెన్స్‌లో వన్‌టౌన్ పోలీసు స్టేషన్ పక్కనే ఉన్న ఒడిశా స్టీవ్‌డోర్స్ లిమిటెడ్ షిప్పింగ్ కంపెనీ కార్యాలయానికి తీసుకొచ్చారు. కార్యాలయం ఎదుట నిరసన చేపట్టగా రంగంలోకి దిగిన పోలీసులు బాధితలపై స్వల్పంగా లాఠీఛార్జి చేసి ఆందోళనకారులను చెల్లాచెదురు చేశారు. నినాదాలు చేస్తోన్న వ్యక్తలను పక్కనే ఉన్న పోలీసుస్టేషన్‌కి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అంబులెన్స్‌లోనే కేజీహెచ్ మార్చురీకి తరలించారు. అనంతరం మృతుడి బంధువులను, గుత్తేదారుణ్ని స్టేషన్‌లో కూర్చోబెట్టి పోలీసుల సమక్షంలోనే ఓ ఒప్పందం కుదుర్చుకున్నారు. నష్టపరిహారంగా మృతుడి భార్యకు రూ. 2.50 లక్షల నగదు, అంత్యక్రియలకు మరో రూ. 20 వేలు ఇవ్వడానికి ఒడిశా స్టీవ్‌డోర్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న గుత్తేదారుడు అంగీకరించారు. దీంతో మృతుడి బంధువులు శాంతించారు.

వినీత్ బ్రిజ్‌లాల్‌కు పోలీసు సేవా పతకం

ఈనాడు, విశాఖపట్నం: రాష్ట్ర పోలీసు శాఖలో డి.ఐ.జి. హోదాలో ఉన్న వినీత్ బ్రిజ్‌లాల్ పోలీసు సేవా పతకానికి ఎంపికయ్యారు. పోలీసుశాఖలో అత్యుత్తమ అధికారుల్లో ఒకరిగా, నిజాయతీ పరుడిగా మంచి పేరు సాధించిన వినీత్ బ్రిజ్‌లాల్ ప్రతిభను గుర్తించిన ప్రభుత్వం సిట్ అధిపతిగా నియమించింది. విశాఖ జిల్లాలో జరుగుతున్న భూకబ్జాలపై విచారణ చేసే కీలక బాధ్యతలను అప్పగించింది. దీంతో ఆయన గ్రేహౌండ్స్ విభాగం నుంచి సిట్‌కు వచ్చారు. ప్రస్తుతం విశాఖలోనే ఉంటూ సిట్ వ్యవహారాల్ని సమర్థంగా నిర్వహిస్తున్నారు. కబ్జాదారుల పరమైన విలువైన ప్రభుత్వ భూములను కబ్జాల చెరల నుంచి విముక్తం చేస్తూ పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు. 2001వ బ్యాచ్‌కు చెందిన ఆయన 2009 నుంచి 2011వ సంవత్సరం వరకు విశాఖ గ్రామీణ ఎస్పీగా విధులు నిర్వర్తించారు. సిట్ అధిపతిగా నియమితులు కావడంతో ప్రస్తుతం నగర కేంద్రంగానే విధులు నిర్వర్తిస్తున్నారు.

దేశపాత్రునిపాలెంలో డిపట్టా భూముల పరిశీలన

పరవాడ, న్యూస్‌టుడే: దేశపాత్రునిపాలెంలోని డిపట్టా భూములను సోమవారం తహసిల్దారు మల్లేశ్వరరావు పరిశీలించారు. దస్త్రాలను ట్యాంపరింగ్ చేసి పలువురు డీపట్టా భూములను పొందారని సిట్‌కు ఫిర్యాదు అందింది. ఈ మేరకు ఆయన ఆయా భూములను పరిశీలించారు. పటం ఆధారంగా భూస్థితిగతులను పరిశీలించి వివరాలను నమోదు చేసుకున్నారు. డిపట్టాల భూములకు చెందిన ఆధారాలు, దస్త్రాలతో తహసిల్దారు కార్యాలయానికి ఈ నెల 16న హాజరుకావాలని సాగులో ఉన్నవారికి... సిట్‌లో ఫిర్యాదులు ఇచ్చిన వారికి నోటీసులు జారీ చేశారు. తహసిల్దారు వెంట సర్వేయర్ త్రిమూర్తి, వీఆర్వో సన్యాసిరాజు తదితరులు ఉన్నారు.

ఎస్‌ఆర్‌పురం గెడ్డ ఆక్రమణపై సిట్ విచారణ



గెడ్డ స్థలాన్ని పరిశీలిస్తున్న సిట్ అధికారులు

పెందుర్తి, న్యూస్‌టుడే: ఎస్‌ఆర్‌పురం పంచాయతీ పరిధిలోని గెడ్డ స్థలం ఆక్రమణపై వచ్చిన ఫిర్యాదు మేరకు సిట్ అధికారులు సోమవారం విచారణ చేపట్టారు. సిట్ డీఎస్పీ పీవీ కృష్ణవర్మ, సీఐ ఈశ్వరరావు ఎస్‌ఆర్‌పురం గ్రామంలో పర్యటించారు. పెందుర్తి తహసిల్దార్ లాలం సుధాకర్‌నాయుడు, ఆర్ఐ రవికృష్ణ, సర్వేయర్ వెంకన్న స్థలానికి సంబంధించిన వివరాలను తెలిపారు. డీఎస్పీ కృష్ణవర్మ మాట్లాడుతూ ఎస్‌ఆర్‌పురంలోని సర్వే సంఖ్యలు 113/4, 112/2లోని స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించినట్లు పి.జయచంద్ర ప్రసాద్ ఫిర్యాదు చేశారన్నారు. ఈ నేపథ్యంలో ఆయా సర్వే సంఖ్యల్లోని భూములను క్షేత్రస్థాయిలో పరిశీలన చేశామన్నారు. సర్వే సంఖ్య 113/4లో 44సెంట్ల భూమిలో సుమారు 15 సెంట్ల భూమి ఆక్రమణకు గురైనట్లు గుర్తించామన్నారు. 112/2లో 5.94 ఎకరాల గెడ్డ స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించి అయిదు దుకాణాలు నిర్మించేందుకు ప్రయిత్నించిన విషయం స్పష్టమైందన్నారు. ఆక్రమణలపై తహసీల్దార్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

ఈతకు వెళ్లి యువకుడి మృతి

గాజువాక, న్యూస్‌టుడే: యారాడ బీచ్‌లో ఈతకు వెళ్లి యువకుడు మృతిచెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. న్యూపోర్టు సీఐ సోమశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం సముద్ర తీరం వద్ద గుర్తు తెలియని వ్యక్తి మరణించినట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. సముద్రంలో ఈతకు వెళ్లిన యువకుడు అలల ఉద్ధృతికి ఊపిరాడక మరణించి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. తీరంలో దొరికిన గుర్తింపు కార్డు ఆధారంగా మృతుడు భరత్ అలీ హుస్సైనీ(21), తండ్రి పేరు మొహ్మద్ అలీ, ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ, ఎలక్ట్రానిక్స్ విభాగంలో చదువుతున్నట్లు తెలిపారు. ఇంత వరకు సంబంధీకులెవరూ తమకు ఫిర్యాదు చేయలేదని, మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. న్యూపోర్టు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నర్సీపట్నం బస్టాండులో ఒకరి దారుణహత్య!

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం బస్టాండ్ ఆవరణలో జనం చూస్తుండగానే సోమవారం సాయంత్రం ఓ యువకుడిని కొందరు కత్తులతో పొడిచి హత్య చేశారు. బస్టాండ్‌లో ఉన్న గొలుగొండ మండలం ఏటిగైరంపేటకు చెందిన మాదల రఘువర్మ (19)ను కొంతమంది యువకులు పట్టుకుని దుకాణాల గోడ వద్దకు చొక్కా పట్టుకుని లాక్కెళ్లి కత్తితో పొడిచారు. రక్తస్రావం అధికం కావడంతో కొంతదూరం వెళ్లి ప్రధాన రహదారిపై ఇతను పడిపోయాడు. స్థానికులు ఇతన్ని ప్రాంతీయాస్పత్రికి పంపించారు. అప్పటికే అతను మరణించాడు. కత్తులతో పొడిచిన తర్వాత నిందితులు తాపీగా బైకు ఎక్కి వెళ్లిపోయారు. నర్సీపట్నం ఏఎస్పీ ఐశ్వర్య రస్తోగి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ముగ్గురు నిందితులను పట్టుకుని విచారిస్తున్నామని, 24 గంటల్లో పూర్తి వివరాలు తెలియజేస్తామని పేర్కొన్నారు.

11 తహసిల్దార్ కార్యాలయాలకు పక్కా భవనాలు

రూ.9.90 కోట్లు కేటాయింపు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ జిల్లాలో 11 తహసిల్దార్ కార్యాలయాలకు పక్కా భవనాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. పక్కా భవనాల్లేని 11 కార్యాలయాలకు త్వరలో కొత్తవి నిర్మించనున్నారు. ఒక్కో భవన నిర్మాణానికి రూ. 90 లక్షల చొప్పున రూ. 9.90 కోట్ల నిధులు విడుదలయ్యాయి. ఆనందపురం, అనకాపల్లి, భీమునిపట్నం, బుచ్చెయ్యపేట, చింతపల్లి, డుంబ్రిగుడ, జి.మాడుగుల, హుకుంపేట, ముంచింగిపుట్టు, నక్కపల్లి, పాయకరావుపేట మండల తహసిల్దార్ కార్యాలయాలకు పక్కా భవనాలను నిర్మించనున్నారు.

గసగసాల గింజపై దేశపటం

విశాఖ జిల్లా ఎలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామానికి చెందిన హస్త కళాకారుడు, జాతీయ అవార్డు గ్రహీత శ్రీశైలపు చిన్నయాచారి స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని అతి సూక్ష్మ చిత్రం గీశారు. 0.5 మిల్లీమీటర్ల సైజు ఉన్న గసగసాల గింజపై భారతదేశ పటం చిత్రించారు. ప్రకృతిసిద్ధమైన వాటర్ కలర్స్ ఉపయోగించి దీనికి రూపమిచ్చారు. శక్తిమంతమైన భూతద్దాలతో చూస్తేనే ఇది కనిపిస్తుంది. అంత సూక్ష్మంగా తయారు చేశారు. ఏటికొప్పాక పేరును జాతీయ స్థాయిలో నిలపాలని ఇలాంటి చిత్రాలు రూపొందిస్తున్నానని చిన్నయాచారి వివరించారు. దీనిని తయారు చేయడానికి 8 రోజుల సమయం పట్టిందన్నారు.





– న్యూస్‌టుడే, ఏటికొప్పాక (ఎలమంచిలి)

దేశభక్తి ఉప్పొంగే ప్రదేశాలివి!



పంద్రాగస్టు అనగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజని ఎవర్ని అడిగినా చెబుతారు. దాన్ని సాధించడానికి జరిగిన ఉద్యమాలు... పోరాటం సాగించిన నేతలు గుర్తొస్తారు. మరి ఆనాటి పోరాటాలు జరిగిన ప్రదేశాలు మీకు తెలుసా? ఆ ప్రదేశాలను తల్చుకుంటే చాలు అప్పటి ఉద్యమాలు గుర్తొచ్చి దేశభక్తి ఉప్పొంగుతుంది. అవే ఇవి!

బారక్‌పూర్, పశ్చిమ్‌బంగ

ప్రథమ స్వాతంత్ర్య సమరం మొదలైంది ఇక్కడి నుంచే. తన కమాండర్లపై మంగళ్ పాండే తిరుబాటు చేస్తున్నట్టు ప్రకటించడంతో 1857 సిపాయిల తిరుగుబాటు ప్రారంభమైంది. బ్రిటిష్ పాలకులపై దాదాపు రెండు వందల ఏళ్లపాటు సాగిన పోరాటానికి ఇదే తొలిమెట్టు.

ఝాన్సీ, ఉత్తర్ ప్రదేశ్



రాణి ఝాన్సీ లక్ష్మీ బాయికి చెందిన ఈ నగరంలో సిపాయిల తిరుగుబాటు మరో మలుపు తిరిగి పాలకులపై యుద్ధంగా మారడానికి వేదికైంది.

చంపారన్, బిహార్



గాంధీజీ తొలి విజయానికి వేదిక ఇది. బ్రిటిష్‌వారు ఆహార ధాన్యాలకు బదులు వాణిజ్యపంటల్ని పండించమని బలవంతం చేశారు. గాంధీజీ భారత దేశానికి తిరిగొచ్చాక ఈ అంశంపై వ్యతిరేకిస్తూ చంపారన్ సత్యాగ్రహం నిర్వహించారు. ఇలా అహింసా ఉద్యమం మొదలైంది.



జలియన్ వాలా బాగ్, పంజాబ్

తెల్ల దొరల దురాగతానికి నిదర్శనంగా నిలిచిన ప్రాంతమిది. ఏప్రిల్ 13, 1919లో బ్రిటిష్ సైనికులు డయ్యర్ ఆధ్వర్యంలో అమాయక ప్రజలపై కాల్పులు జరిపారు. ఈ దుర్ఘటనలో 379 మంది మరణించారు. 1200 మందికి పైగా గాయాల పాలయ్యారు.



చౌరీ చౌరా, ఉత్తర్ ప్రదేశ్

1922లో సహాయ నిరాకరణ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్నప్పుడు ఈ ప్రాంతం వార్తల్లోకెక్కింది. పోలీసుల దౌర్జన్యాలపై ఆగ్రహించిన ప్రజలు చౌరీ చౌరా పోలీస్ స్టేషన్ని దహనం చేశారు. కొంతమంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో గాంధీజీ ఆ ఉద్యమాన్ని నిలిపివేశారు.

కాకొరి, ఉత్తర్ ప్రదేశ్



ఉద్యమాల కోసం డబ్బు అవసరమయ్యింది. దీంతో 1925 ఆగస్టు 9న బ్రిటిష్ ప్రభుత్వం రవాణా చేస్తున్న నిధి నుంచి ఉద్యమకారులు ఎనిమిది వేల రూపాయల్ని లూటీ చేశారు. ఈ సంఘటన ప్రభుత్వాన్ని కలవరపెట్టింది. చరిత్రలో బ్రిటిష్‌వారి సంపద లూటీ జరగడం ఇదే ప్రథమం.

దండి, గుజరాత్



స్వాతంత్ర్య సమరంలో ముఖ్య ఘట్టమైన ఉప్పు సత్యాగ్రహం జరిగింది ఇక్కడే. 1930లో ఉప్పుపై పన్ను పెంచినందుకు నిరసనగా దాన్ని ప్రభుత్వ వ్యతిరేకతకు సాధనంగా గాంధీజీ ఈ ఉద్యమాన్ని నిర్వహించారు. భారత స్వాతంత్ర్య పోరాటంపై బ్రిటిష్ వారి దృక్పథం మారడానికి ఇది ఎంతో దోహద పడింది.

చీరాల - పేరాల, ఆంధ్రప్రదేశ్




స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు వారి పోరాట పటిమకు చీరాల - పేరాల కేంద్రంగా నిలిచాయి. స్వాతంత్ర్య సమరయోధుడు దుగ్గిరాల గోపాల కృష్ణయ్య ఆధ్వర్యంలో జరిగిందిది. అసలు ఉద్యమం ఎలా వచ్చిందంటే... 1919లో బ్రిటిష్ ప్రభుత్వం (గతంలో గుంటూరు జిల్లా) ప్రకాశం జిల్లాలోని చీరాల-పేరాల గ్రామాలను కలిపి పురపాలక సంఘంగా చేయడంతో ప్రజలపై పన్నుల భారం అధికమైంది. ఈ రెండు గ్రామాల్లోని 15,000 జనాభా ఆదాయం నాలుగు వేల రూపాయలు. కానీ బ్రిటిష్‌వారు పన్నుల పేరుతో నలభైవేల రూపాయలు లాక్కునే ప్రయత్నాలు చేశారు. దీన్ని వ్యతిరేకిస్తూ పురపాలక సంఘం రద్దు చేయాలని ప్రజలంతా ఉద్యమించారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నాయకత్వంలో ఆందోళన మొదలుపెట్టారు. వేయి మంది సభ్యులతో 'రామదండు' అనే స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారు. విజయవాడ కాంగ్రెస్ సమావేశాల సందర్భంగా గాంధీజీ వచ్చినప్పుడు సమస్యను ఆయనకు వివరించారు. మహాత్ముడు చీరాలను సందర్శించి ఊరు ఖాళీ చేస్తే మున్సిపాలిటీ దానంతట అదే రద్దవుతుందనే సూచన ఇచ్చారు. దీంతో ఆ రెండు గ్రామాల ప్రజలు ఊరు వదిలేసి పక్కనే ఉన్న ప్రదేశంలో 'రామ్‌నగర్' పేరుతో కొత్త నివాసాలు ఏర్పాటు చేసుకున్నారు. 11నెలల పాటు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉద్యమాన్ని కొనసాగించారు.



ఎప్పుడూ నిజం మాట్లాడితే కష్టాల్లో అందరూ మనకు తోడుగా ఉంటారు

– గాంధీజీ



పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Pull = లాగు
- అపరాధం = తప్పు


నవ్వుల జల్లులు!



వనజ: దుస్తులుతకవే అంటే ఇంటికి తీసుకెళతానంటావేంటి?

పనిమనిషి: ఇప్పుడివి ఉతికే ఓపిక లేదమ్మా. మా ఇంట్లో వాషింగ్ మెషీన్‌లో వేసి తెస్తా!

– పీవీ రమణకుమార్, చిలకలూరి పేట



చిలిపి ప్రశ్న

నింగీ నేలా కలిసేదెప్పుడు?

– కృష్ణవేణి, విశాఖపట్నం

ఏమిటిది?

పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?



బొమ్మల్లో ఏముంది?

బొమ్మల ఆంగ్ల పేర్లు గడుల్లో రాసి రంగు గడుల్లోని అక్షరాల్ని వరుసగా చదివితే ఓ సందేశం వస్తుంది.

8 

1 

9 

2 


10 

3 

11 

4 

12 

5 

13 

6 

14 

7 

15 

జవాబులు: **బొమ్మల్లో ఏముంది:** 1. Bird 2. Nose 3. Dove 4. Bear 5. Jeep 6. Cave 7. Corn 8. Door 9. Tree 10. Neck 11.Cart 12. Gems 13. Hand 14. Ball 15. Yawn **దాగిన సందేశం:** INDEPENDENCE DAY **చిలిపిప్రశ్న:** కలిపి రాసినప్పుడు! **ఏమిటిది:** Get up and go

ఈటీవీలో ఈనాడు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈటీవీ ప్రత్యేక కార్యక్రమాలు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: కుజ, రాహు, కేతు గ్రహాలు అనుకూలించాలంటే... మంగళవారంరోజు ఏం చేయాలి?, ఆరోగ్యసిద్ధికి వాస్తురీత్యా ఏం చేయాలి?, 08-30: టాలీవుడ్ టైమ్: 09-00: స్పెషల్ ఈనాడు సినిమా: సర్దార్ పాపారాయుడు (ఎన్టీఆర్, శ్రీదేవి, శారద).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': సింగర్ దినకర్ అతిథిగా ఘుమఘుమలు 'కొబ్బరి క్యారెట్ పలావు', మీచేతివంట 'చాక్లెట్ కాఫీ', 'డ్రైఫ్రూట్ కస్టర్డ్ బిస్కెట్స్', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ శాండ్‌విచ్' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్పెషల్ స్టార్ మహిళ: (మెగా గేమ్ షో) చైల్డ్ ఆర్టిస్ట్స్ స్పెషల్ ఎపిసోడ్..., 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి-2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: వీర - చిన్నారుల టాలెంట్ షో..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ధర్మయుద్ధం (రజనీకాంత్, శ్రీదేవి), 10-00: మార్నింగ్ షో: ప్రమీలార్జునీయం (ఎన్టీఆర్, బి.సరోజ), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: చిత్రం భళారే విచిత్రం (నరేశ్, రాజీవి), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఐ లవ్ ఇండియా (శరత్‌కుమార్, ప్రియారామన్), రాత్రి: 7-00: ఫస్ట్ షో: రాజసింహ (కాంతారావు, వాణిశ్రీ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఇండిపెండెన్స్ డే స్పెషల్స్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ట్రై కలర్ కేసరి, స్వీట్ కార్న్ అండ్ క్యారట్ రైస్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రూట్ అండ్ నట్ ప్యాస్ కేక్, ట్రై కలర్ స్వీట్ బేసిల్ దోస (ఇన్‌స్పెక్టర్ మాధవిలత), ఉ.10.00: ఆహారవీధిలో – ఫ్రోజెన్ డెసెర్ట్ - ఎన్. యమ్.రాజేశ్వరీ - ఫౌండర్ ఆఫ్ "తోడు నీడ" ఆర్గనైజేషన్, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – తిరంగా ప్యూరీ, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – జండా దోశ శశికళ స్వామి సోషల్ వర్కర్, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - బాదుషా, సింగర్ సాహితి, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - ట్రై కలర్ పేడ - సీఐ ధనలక్ష్మీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – తిరంగా ఇడ్లీ - సింగర్ ధనుంజయ్, మ.12.30, రా.8.45: సూపర్ చెఫ్ - సపోటా లడ్డు, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ట్రై కలర్ పనీర్ టిక్కా, మ.1.00: వావ్ ఏమి రుచి (స్క్వేర్స్ స్పెషల్) – తిరంగ్ పన్నీర్ స్క్వేర్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - తిరంగా కోకోనట్ స్వీట్ - జ్ఞానప్రసూన - సోషల్ వర్కర్, మ.1.45: ట్రెండీ ట్రీట్స్ – ట్రై కలర్ బిస్కెట్స్, మ.2.15: డిజైనర్ డిష్ – గిల ఫిలదోస్ - సిఐడి ఆఫీసర్ - ఉషశ్రీ, మ.2.30: చోటా చెఫ్ – ట్రై కలర్ ఖీర్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ రాధారాస్ బిహారీజీ మందిరం, జుహూ, ముంబాయి, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ రాధాగోవింద్‌జీ మందిరం, జైపూర్, రాజస్థాన్, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 15-08-2017

(SVBC) **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 లైవ్ ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ - టీటీడీ - శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధనసేవ), 08-00 శతమానంభవతి, 08-30 శ్రీకృష్ణ పూజాఫలం, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 రా..రా.. కృష్ణయ్య, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 కృష్ణం వందే జగద్గురు -శ్రీ మైలవరపు శ్రీనివాసరావు, 03-30 మురళీరవం, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 మంగళగౌరివ్రత వైశిష్ట్యం - వద్దిపర్తి పద్మాకర్, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, ఆళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 శ్రీకృష్ణాలీలామృతం, 08-00 భక్తి చైతన్యం, 08-30 శ్రీకృష్ణావతారం - చాగంటి, 09-00 శ్రీకృష్ణక్షేత్రం -ఉడిపి 09-30 శ్రీ క్రిష్ణతత్వం - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 గోకులాష్టమి.

(భక్తి TV) **ఉదయం:** 06-00 ద్వారక జన్మాష్టమి (లైవ్), 07-00 అర్చన, 07-30 జయకృష్ణముకుందా మురారీ, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 శ్రీకృష్ణ శృంగార హారతి (లైవ్), 09-00 భజరే నందబాలం (లైవ్), 11.00 శ్రీకృష్ణహారతి (లైవ్), **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 తారంగం..తారంగం, 05-30 జయకృష్ణముకుందామురారీ, 06-00 శ్రీలలితాసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 హరేకృష్ణ (లైవ్), 08-00 జన్మాష్టమి మహోత్సవం (లైవ్), 09-00 భజరే నందబాలం, 09-30 బృందావనం, 10-00 జన్మాష్టమి వైభవం, 11-30 మధురాభిషేకం (లైవ్).

(Zee తెలుగు) **ఉదయం:** 07-00 టెలిషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: లౌక్యం, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మీ, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తడాఖా.

(maa) **ఉదయం:** 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 ఫన్ టైమ్, 09-00 సినిమా: ఎమ్.ఎస్.ధోని, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమ పువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 సినిమా: మర్యాద రామన్న, 05-30 ఒకే జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

(GEMINI) **ఉదయం:** 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: కృష్ణగాడి వీర ప్రేమగాథ, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: లయన్, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: ఊపిరి.

(HBO) **ఉదయం:** 06-00 బ్లాక్ రెయిన్, 08-05 ది గాడ్‌ఫాదర్, 08-23 రష్ అవర్ 2, 10-03 టీనేజ్ మ్యూటంట్ నింజా టర్‌టిల్స్ : అవుట్ ఆఫ్ ది షాడోస్, **మధ్యాహ్నం:** 12-00 ట్రిపుల్ ఎక్స్, 02-08 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్‌మ్యాన్ : డాన్ ఆఫ్ జస్టిస్, **సాయంత్రం:** 04-49 సూసైడ్ స్క్వాడ్, 06-55 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, **రాత్రి:** 09-00 ఐరన్ మ్యాన్, 11-15 ది ట్రాన్స్‌పోర్టర్ రీఫ్యూయల్డ్.

నగరంలో ఈనాడు

స్వాతంత్ర్య వేడుకలు:

✦ ఉదయం 7.30 గంటలకు సీతమ్మధార నార్ల వెంకటేశ్వరభవన్‌లో వీజేఎఫ్ ఆధ్వర్యంలో వేడుకలు

✦ 7.15 గంటలకు ఐఎన్‌ఎస్ సర్కార్స్‌లో నావికాదళం ఆధ్వర్యంలో వేడుకలు. ✦ 8 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఉత్సవాలు. ✦ కైలాసపురం సీఐఎస్ఎఫ్ కాంప్లెక్స్‌లో పోర్టు ట్రస్టు ఆధ్వర్యంలో వేడుకలు

✦ 8.30 గంటలకు భాజపా కార్యాలయంలో వేడుకలు

✦ 9 గంటలకు పోలీసు బ్యారెక్స్‌లో జరిగే వేడుకలకు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ హాజరు. ✦ 10.30 గంటలకు రైల్వే డివిజనల్ ఆసుపత్రి ఈస్ట్‌కోస్ట్ రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పండ్ల పంపిణీ.

✦ 11 గంటలకు జిల్లా కోర్టు ప్రాంగణంలో స్వాతంత్ర్య పోరాటంపై క్విజ్ పోటీలు. ✦ సాయంత్రం 4 గంటలకు రవీంద్రనగర్ చివరి బస్టాపు వద్ద 71వ స్వాతంత్ర్య దినోత్సవ సాంస్కృతిక సంబరాలు. ✦ 4 గంటలకు సిరిపురం ఫ్యూజన్‌ఫుడ్స్‌లో కేక్ ఈటింగ్ పోటీలు

✦ 6 గంటలకు ఏయూ సెమినార్‌హాల్‌లో విజయసుందర స్వధర్మ వేదిక (ట్రస్ట్) ప్రారంభం

✦ రాత్రి 7.30 గంటలకు రామ్‌నగర్ లయన్స్ క్లబ్‌లో సమ్మతం డాక్యుమెంటరీ ప్రదర్శన

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు:

✦ ఉదయం 8.30 గంటలకు ద్వారకానగర్ శ్రీకృష్ణ విద్యామందిర్‌లో కృష్ణాష్టమి వేడుకలు. ✦ 10 గంటల నుంచి ఎంవీపీకాలనీ ఏఎస్ రాజా గ్రౌండ్స్‌లో హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు. ✦ నుంచి జిల్లా పరిషత్ శ్రీకృష్ణ మందిరంలో వేడుకలు

✦ సాయంత్రం 4.30 గంటలకు సాగర్‌నగర్ ఇస్కాన్‌లో కృష్ణాష్టమి వేడుకలు

పుస్తక పఠనం అలవర్చుకోవాలి

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పుస్తక పఠనంతో విజ్ఞానం పెరుగుతుందని మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. సిరిపురం కూడలి సమీపంలో సోమవారం ఆళ్వార్‌దాస్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో గ్రంథాలయం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆళ్వార్‌దాస్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ సుంకరి రవీంద్ర, పైడా విద్యాసంస్థల అధినేత పైడా కృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయంలో మంత్రి గంటా శ్రీనివాసరావు

తిరుమలదర్శిని

వసతి: రూ. 500: అక్టోబరు 10 నుంచి డిసెంబరు 13 వరకు (అక్టోబరు 13, 14, 19, 20, 21, 22న తప్ప), **రూ.100:** అక్టోబరు 10 నుంచి డిసెంబరు 13 వరకు (అక్టోబరు 13, 14, 19, 20, 21, 22న తప్ప), **రూ.50:** ఖాళీలు లేవు, **శ్రీనివాసం (రూ.200):** అక్టోబరు 10 నుంచి డిసెంబరు 13 వరకు(అక్టోబరు 13, 14, 19, 20, 21, 22న తప్ప), **దర్శనం: రూ.50:** ఖాళీలు లేవు, రూ. 300 (శీఘ్రదర్శనం): ఆగస్టు 28 నుంచి నవంబరు 30 వరకు (సెప్టెంబరు 2, 5, 19, 23, 27, 29, 30, అక్టోబరు 1, 6, 7,8, 13, 14న తప్ప) ఖాళీలున్నాయి.

నోట్: దర్శన, వసతి వివరాలు : ఆగస్టు 17 నుంచి డిసెంబరు 13 వరకు గల సమాచారం మాత్రమే

కల్యాణ మండపం: తితిదే కల్యాణ మండపం ఆగస్టు 20 నుంచి 30 వరకు ఖాళీలున్నాయి.

ప్రతీ మంగళవారం సెలవు

ఫోన్ నంబర్: తి.తి.దే. కల్యాణ మండపం: 2550265

వెబ్‌సైట్: ttdsevaonline.com

తెరపై ఈనాడు

నేనే రాజు నేనే మంత్రి: శారద, శ్రీరామ, జోతి, విమాక్స్-2, శ్రీకన్య, ఊర్వశి, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-1 6.50, 9.50
జయ జానకి నాయక: శ్రీవెంకటేశ్వర, రమాదేవి 11.00, 6.30, శరత్, కామేశ్వరి 11.00, 2.30, విమాక్స్-1, శ్రీలక్ష్మినరసింహ స్క్రీన్-1
లై: వెంకటేశ్వర, సంగం, కామేశ్వరి 6.15, 9.45; మెలోడి 11.00, లీలామహల్, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-2, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-3
TOILET EK PREM KATHA : 2.30, 10.00 : రమాదేవి
నక్షత్రం: విమాక్స్ 3 2.30, 9.45
ఫిదా : జగదాంబ, కిన్నెర, ఎస్టీబీఎల్ సినీవరల్డ్ స్క్రీన్-2,
గుంటూరోడు: శ్రీకాంతి
గౌతమ్‌నంద: మెలోడి 2.30, 6.30, 9.45
నిన్నుకోరి : పరమేశ్వరి పిక్చర్ పేలస్, గోకుల్
దర్శకుడు : విమాక్స్-3 11.00, 6.15

మాజీ ఎమ్మెల్యేల సమస్యలపై అమరావతిలో సదస్సు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మాజీ శాసనసభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై సెప్టెంబరులో అమరావతిలో ఆంధ్రప్రదేశ్ మాజీ లెజిస్లేచర్ల ఫోరం సదస్సు నిర్వహిస్తున్నట్లు ఏపీ ఫార్మర్ లెజిస్లేచర్స్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కె.సుబ్బరాజు అన్నారు. సోమవారం ద్వారకానగర్ బుధిల్‌పార్కులో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు మాజీ ఎమ్మెల్యేలు సహకారం అందించాలన్నారు. నవ్యాంధ్ర శాసనసభ, మండలి శీతాకాల సమావేశాలు విశాఖ జిల్లా అరకులో లేక, నగరంలోనే నిర్వహించాలన్నారు. అందుకు అనుబంధంగా భవనాలు నిర్మించాలన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేలు పీవీ చలపతిరావు, కె.సుబ్బరాజులను మాజీ ఎమ్మెల్యే ఎస్ఏ రెహమాన్ ఘనంగా సత్కరించారు.

జి.ఎస్.టి.పై రైల్వే గుత్తేదారుల ఆందోళన

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: జి.ఎస్.టి అమలు ద్వారా రైల్వే గుత్తేదారులు తీవ్రంగా నష్టపోతారని వాల్తేరు డివిజన్ రైల్వే కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.డి. వర్మ తెలిపారు. రామ్‌నగర్ ఓ హోటల్లో అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటివరకు కోడ్ చేసిన పనుల విలువకు సంబంధించి 3.5 శాతం వ్యాట్ ఉండేదన్నారు. జి.ఎస్.టి అమలైన తరువాత దాన్ని 12, 18 శాతానికి పెంచినట్లు చెబుతున్నారన్నారు. దీనిపై కూడా స్పష్టత లేదన్నారు. ఈ నెల 20వ తేదీలోపు కేంద్రం స్పష్టత ఇవ్వకపోతే టూల్ డౌన్ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు.



సమావేశంలో రైల్వే కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 85; డ్రెస్డ్: 140; స్కిన్‌లెస్: 150.
వెన్‌కాబ్: ఫారం గేటు ధర: 73; లైవ్: 87; డ్రెస్డ్: 122; స్కిన్‌లెస్: 144.
(కిలోకి – రూపాయలలో)



భారతమాతను నేను



సీపీఈ అకాడమీ ఆధ్వర్యంలో 400 అడుగుల జెండాతో ప్రదర్శన

అందరి పండగొచ్చింది.. మువ్వన్నెలతో ముస్తాబైంది



ర్యాలీలో పాల్గొన్న వీసీ ఆచార్య నాగేశ్వరరావు



విద్యార్థినుల సందడి



అదిగో ఛత్రపతి

అందరి పండగొచ్చింది.. నగరమంతా మువ్వన్నెలద్దుకొని ముస్తాబైంది. స్వాతంత్ర్య దినోత్సవం ఒకరోజు ముందే వచ్చిందా అన్నట్లు ఎక్కడ చూసినా త్రివర్ణ పతాక రెపరెపలే.. బారులు తీరిన ప్రదర్శనలే. కలెక్టర్ కార్యాలయం సైతం ఆకర్షణీయంగా మారింది. చక్కటి బొమ్మలతో కళకళలాడుతోంది. విద్యాలయాలు.. ప్రభుత్వ కార్యాలయాలు... ఇలా ఎవరికి వారు.. నేటి స్వాతంత్ర్య దినోత్సవానికి సకల ఏర్పాట్లు చేసుకుంటున్నారు. బీచ్‌రోడ్డులో ఏబీవీపీ ఆధ్వర్యంలో భారీ జాతీయ పతాకం చేబూని ప్రదర్శనలు నిర్వహించారు. నేటి వేడుకలకు నగర పోలీసు మైదానాన్ని సైతం తీర్చిదిద్దుతున్నారు. సిపిఇ అకాడమీ ఆధ్వర్యంలో విశాఖ బీచ్‌రోడ్‌లో సోమవారం సాయంత్రం 400 అడుగుల త్రివర్ణ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. ఏయూ వీసీ ఆచార్య నాగేశ్వరరావు దీనిని ప్రారంభించారు. ముందు రోజే ఇట్లా ఉంటే.. నేడు సంబరాలు ఆకాశాన్నంటుతాయనడంలో సందేహం లేదు.

–న్యూస్‌టుడే, బీచ్‌రోడ్, పూర్ణామార్కెట్



జీవీఎంసీ స్మార్ట్‌సిటీకి సంబంధించిన శకటాన్ని తయారు చేస్తున్న సిబ్బంది



ఎందరో మహానుభావులు...



విమానాశ్రయంలో మువ్వన్నెల జెండా రెపరెపలు



కలెక్టరు కార్యాలయంలో బుద్ధుని కళారూపం..



రెండు వేల అడుగుల భారీ త్రివర్ణ పతాకంతో ఏబీవీపీ విద్యార్థుల ర్యాలీ



వీర నారి